జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన
నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?
మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది
వివరాలకు సంప్రదించండి 8886022523

సంపుటి 6 సంచిక 108 | హైదరాబాద్, ఫిబ్రవరి 11 శనివారం 2023 | 8 పేజీలు | వెల : 5.00

# గుబాళింపుపై ఫోకస్

- నెలాఖరున ఢిల్లీకి దళపతి
- నాలుగైదు రోజులు మకాం
- భారాస విస్తరణ లక్ష్యం
- జాతీయ రాజకీయాలపై చర్చ
- త్వరలో కర్ణాటక, ఒడిశాలలో సభలు




హైదరాబాద్ : జాతీయ స్థాయిలో పార్టీని భారీగా విస్తరించేందుకు పకడ్బందీ ప్రణాళికను రూపొందిస్తున్న భారత రాష్ట్ర సమితి (భారాస) అధినేత, తెలంగాణ ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు ఆ పనిలో తలమునకలయ్యారు. జాతీయ స్థాయిలో కలిసి వచ్చే పార్టీలు, సంస్థలను ఏకం చేసే పనిలో అయన నిమగ్నమైనట్టు అత్యంత విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తోంది. శాసనసభ బడ్జెట్ సమావేశాలు ముగిశాక ఈ నెల చివరిలో నాలుగైదు రోజుల పాటు ఢిల్లిలో మకాం వేయాలని సీఎం కేసీఆర్ నిర్ణయించినట్టు తెలుస్తోంది. వచ్చే ఏడాదిలో జరగనున్న లోక్‌సభ ఎన్నికల్లో సత్తా చాటేందుకు అవసరమైన వ్యూహాన్ని చర్చించి అమలు చేయాలని భావిస్తున్న గులాబీ అధినేత కేసీఆర్ హిస్తిన పర్యటనలో ఇదే అంశంపై కీలక భేటీలు నిర్వహించి సమాలోచనలు జరపాలని నిర్ణయించినట్టు సమాచారం. ఇందులో భాగంగా అయన గత ఆరు మాసాలుగా వివిధ పార్టీల ముఖ్యులతో సమావేశమ వుతున్న విషయం తెలిసిందే. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో పోటీకి దిగి అధికారాన్ని హిస్తగతం చేసుకుంటే అమలు చేయ తలపెట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధిన సమాచారాన్ని సేకరిస్తున్న భారాస ఇందుకు అవసరమైన విధి విధానాలను రూపొందిస్తోంది. జాతీయ స్థాయిలో జల, విద్యుత్, ఆర్థిక, వ్యవసాయ, విద్య తదితర ప్రధాన రంగాలకు సంబంధించిన విధానాల రూపకల్పనకు ఆయా రంగాలకు చెందిన ప్రముఖులు, నిష్ణాతులు, విశ్రాంత సివిల్ సర్వీసెస్ అధికారులు, వర్సిటీల ఆచార్యులతో ఢిల్లి లో వరుస సమావేశాలు జరిపేందుకు కేసీఆర్ సమాయత్తమవుతున్నట్టు చెబుతున్నారు. (మిగతా 2లో..)

# ఘనంగా స్నేహ గ్రూప్ చైర్మన్ కటికల శివభాగ్యారావు జన్మదినోత్సవ వేడుకలు






హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి ): స్నేహ గ్రూప్ ఫౌండర్ అండ్ చైర్మన్ , పూలె అంబెడ్కర్ రాజ్యాధికార సమితి నేషనల్ కన్వీనర్ డాక్టర్ కటికల శివ భాగ్యారావు జన్మదినోత్సవ వేడుకలు స్నేహ ప్రధాన కార్యాలయం హైదరాబాద్ లో ఘనంగా జరిగాయి . ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో డాక్టర్ కటికల శివ భాగ్యారావు ఐఆర్ఎస్, విఆర్ఎస్ కేక్ కట్ చేయగా అంబేద్కర్ ఛానల్ ఎం డి జెబి రాజు , మాజీ జస్టిస్ రామదాసు, లోక్ జనశక్తి పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఇనుగాల భీమరావు,స్నేహ సంస్థల హెచ్ ఆర్ పద్మా శర్మ,మాధవరావు, ఐలయ్య లు అతిధులు గా పాల్గొన్నారు. స్నేహ మ్యాక్స్ ప్రెసిడెంట్ రామకృష్ణ పుట్టినరోజు కూడా శుక్రవారం కావడం తో ఆయన తో కూడా కేక్ కట్ చేయించారు .ఈ సందర్భంగా జెబి రాజు,ఇనగాల భీమరావు,రిటైర్డ్ జడ్జ్ రామదాసులు మాట్లాడుతూ త్వరలో డాక్టర్ కటికల శివ భాగ్యారావు ఆధ్వర్యంలో రానున్న నూతన రాజకీయ పార్టీ విజయవంతం కావాలని, అంబేద్కర్ కలలను సాకారం చేస్తున్న డాక్టర్ కటికల శివ భాగ్యారావు వెంట అందరూ నడవాలన్నారు, బహుజనుల బాగుకోరుతున్న, బహుజన రాజ్యాధికారం కోసం పోరాటం చేస్తున్న శివ భాగ్యారావు కు ఆయన ఇష్ట దైవాలు సైతం సహకారం అందిస్తారన్నారు. (మిగతా 2లో..)



## 'క్షమించండి.. పొరపాటు జరిగింది'

**అసెంబ్లీలో పాత బడ్జెట్ ప్రతి చదవడంపై రాజస్థాన్ సీఎం**

జైపూర్: రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్ శుక్రవారం అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా పాత బడ్జెట్ ప్రతిని ఆయన సభ్యులకు చదివి వినిపించారు. ఇది గమనించిన ప్రతిపక్ష బీజేపీ సభ్యులు సభలో ఆందోళనకు దిగారు. దాంతో సభ కొన్ని గంటలు వాయిదాపడింది. ఆ తర్వాత సభ పునఃప్రారంభం కాగానే బీజేపీ సభ్యులు తమ నిరసన కొనసాగించారు.

# పోరుగడ్డపై పేగుబంధమున్న నేతన్నలందరినీ బతికించుకుంటున్నం: కేటీఆర్

హైదరాబాద్ : కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ చేనేత కార్మికులకు ఉన్న పథకాలను రద్దు చేస్తూ పోతుంటే.. తాము మాత్రం పోరుగడ్డపై పేగుబంధమున్న చేతన్నలందరినీ బతికించుకునేందుకు ప్రయత్నం చేస్తున్నామని రాష్ట్ర ఐటీ, చేనేత జౌళీశాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు స్పష్టం చేశారు. బడ్జెట్‌పై చర్చ సందర్భంగా చేనేత జౌళీశాఖలపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి కేటీఆర్ సమాధానం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'భారతదేశంలో వ్యవసాయం తర్వాత అంతమందికి ఉపాధి కలిగించే రంగాలు చేనేత, జౌళీ.



రాష్ట్రం ఏర్పడక ముందు చేనేత, జౌళీశాఖలకు కాంగ్రెస్ ప్రభుత్వం చివరి బడ్జెట్ 2013-14లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు పెట్టింది రూ.70 కోట్లు. ఇవాళ సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం రికార్డుస్థాయిలో బడ్జెట్ కేటాయింపులే కాకుండా అద్భుతమైన పథకాలు తీసుకువచ్చారు. చేనేత, పవర్‌లూం కార్మికులను ఆదుకునే ప్రయత్నం చేస్తున్నాం. కానీ, రంగంపై ప్రధాని మోదీ, ఆయన ప్రాతినిథ్యం వహిస్తున్న పార్టీ కత్తికట్టినట్లుగా వ్యవహరిస్తున్నదని' కేటీఆర్ విమర్శించారు. (మిగతా 2లో..)

# "డొమెస్టిక్ వీసా రీవాలిడేషన్" వీసాలు త్వరలో పునరుద్ధరణ

వాషింగ్టన్ : హెచ్1 బీ, ఎల్ 1 వీసాదారులకు అమెరికా గుడ్ న్యూస్ చెప్పింది. "డొమెస్టిక్ వీసా రీవాలిడేషన్" ను త్వరలో పునరుద్ధరించనున్నట్లు ప్రకటించింది. పైలెట్ ప్రాజెక్టుగా కొన్ని విభాగాల్లో ఈ విధానాన్ని ఈ ఏడాది జులై తర్వాత ప్రారంభించనున్నట్లు తెలుస్తోంది. ఇది పూర్తి స్థాయిలో అమలైతే అమెరికాలో పనిచేస్తున్న వేలాది మంది ఇండియన్ టెకీలకు పెద్ద రిలీఫ్ దొరకనుంది. 2004 వరకు కొన్ని కేటగిరీలకు చెందిన నాన్ ఇమ్మిగ్రెంట్ వీసాలు ముఖ్యంగా హెచ్1బీ వీసాల రెన్యూవల్ అమెరికాలోనే జరిగేది. కానీ ఆ తర్వాత నిబంధనల్లో మార్పు చేశారు. హెచ్1బీ వీసాదారులు గడువు ముగిసిన తర్వాత వారి స్వదేశాలకు వెళ్లి పాస్ పోర్టులపై వీసా ఎక్స్?టెన్షన్ స్టాపింగ్ చేయించుకోవాల్సి వస్తోంది. అయితే ఈ ప్రక్రియ అంత సులభతరం కాకపోవడంతో ఉద్యోగులతో పాటు అమెరికన్ కంపెనీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. అన్ని డాక్యుమెంట్లు సమర్పించినప్పటికీ ఒక్కోసారి వీసా, పాస్ పోర్ట్ స్టాంపింగ్ కు రెండేళ్ల వరకు సమయం పడుతోంది. ఈ నేపథ్యంలో డొమెస్టిక్ వీసా రీవాలిడేషన్ ప్రక్రియను పునర్ ప్రారంభించాలని ప్రెసిడెన్షియల్ కమిషన్ గత కొన్నేళ్లుగా అభ్యర్థిస్తోంది.

# అంబేద్కర్ సచివాలయం.. అంబురాన్ని అంటే సంబురం..

**రాష్ట్రవ్యాప్తంగా నిర్వహణకు చర్యలు**
**ముఖ్యఅతిథులుగా 4 రాష్ట్రాల సీఎంలు**
**పరేడ్ గ్రౌండ్‌లో బీఆర్ఎస్ బహిరంగ సభ**

హైదరాబాద్, : రాష్ట్రం ఎన్నికల మూడ్‌లోకి వెళ్ళిన వేళ అన్ని వర్గాల్లో జోష్ నింపేందుకు బీఆర్ఎస్ సర్కారు పకడ్బందీ వ్యూహంతో ముందుకు సాగుతోంది. ఈ నెల 17న ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టినరోజు కావడంతో ఆ రోజు ఇటు రాష్ట్రంలో, అటు దేశంలో తెలంగాణలో కొత్తదనం సృష్టించి దేశం దృష్టిని మళ్ళించేం దుకు అన్ని ఏర్పాట్లు చేస్తోంది. ఖమ్మం సభ తరహాలోనే మరో నలుగురు జాతీయ స్థాయి ప్రముఖుల సమక్షంలో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన కొత్త సచివాలయాన్ని ప్రారంభించడంతో పాటు, అదే రోజు సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో బీఆర్ఎస్ భారీ బహిరంగ సభ నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. అదే సమయంలో అధికార యంత్రాంగంలోనూ నూతనోత్సాహం నింపేందుకు కేసీఆర్ సీఎం కేసీఆర్ పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతున్నారు.

బహిరంగ సభ వేదికగా ఉద్యోగులకు శుభవార్త చెప్పేందుకు కూడా ప్రభుత్వం సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఒకేరోజు రెండు ప్రతిష్టాత్మక కార్యక్రమాలు ఉండడంతో ఇటు ప్రభుత్వ యంత్రాంగం, అటు పార్టీ కేడర్ అంతా సంసిద్ధం కావాలని మంత్రి కేటీ రామారావు ఆదేశాలు జారీ చేశారు. ఇందుకు సంబంధించి ముఖ్యమంత్రి మార్గదర్శకాల మేరకు గురువారం అసెంబ్లి%స% కమిటీ హాల్‌లో కేటీఆర్ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులతో సన్నాహక సమావేశం నిర్వహిం చారు. పక్కా ప్రణాళికతో సచివాలయ ప్రారంభోత్సవ ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి సూచించారు. తెలంగాణ వ్యాప్తంగా కొత్త సచివాలయ ప్రారంభోత్సవ వేడుకలు నిర్వహించేం దుకు జిల్లా, నియోజకవర్గస్థాయి నేతలకు దిశానిర్దేశం



చేశారు.

తెలంగాణ కొత్త సచివాలయ ప్రారంభ వేడుకలు అన్ని నియోజక వర్గాల్లోనూ నిర్వహించాలని నిర్ణయించారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా సచివాలయానికి రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పేరు పెట్టినందున ప్రతి నియోజక వర్గంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని మంత్రి కేటీ-ఆర్ పార్టీ నేతలను ఆదేశించారు. సచివాలయ ప్రారంభోత్సవ వేడుకలపై మంత్రి కేటీ-ఆర్ సన్నాహక సమావేశం నిర్వహించారు. గ్రేటర్ హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజాప్రతినిధులు ఈ సమావేశానికి హాజరయ్యారు. తెలంగాణ సాంస్కృతిక వైభవం కళ్లకు కట్టేలా సచివాలయాన్ని నిర్మించి.. అంబేద్కర్ పేరు పెట్టినందున ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని నిర్ణయించారు.

**చండీయాగం, సుదర్శన యాగం**

నూతన సచివాలయ భవనం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముందు వాస్తుపూజ, చండీయాగం, సుదర్శనయాగం నిర్వహించనున్నారు.

PHULE AMBEDKAR RAJYADHIKARA SAMITHI (PARS)
Invitation
Dear Bahujan Advocates,
Purpose:-
1. To nominate Panel Advocates for PARS from Mandal to state.
2. To discuss on improving the profession of Bahujan Advocates.
Date& Time -: 11-02-2023 6 pm to 8 pm
Venue-: MasterkeyTv channel office, Opp Raghavaiah parkVijayawada Cell: 94415 03772
Cheif Guests:
1. Sri . M. Ramadas CWC legal, PARS, Dist. Judge retd.
2. Sri B. Vinay kumar, Dist.Judge retd
3. Sri T.Arjunarao, Chairman Advisory Board, PARS
Sri J B Raju, IIS, vrs National president, PARS
DR. K. Sivabhagyarao, IRS vrs National convenor, PARS
Sri. Y Newton, Advocate, Bhimavaram AP State president, PARS Advocates vibhagam
Sri. Kandula Chandu, CWC
Sri. Nammi.Apparao, state coordinator
Media Partners:
SNEHA TV MASTER KEY TV PRAJAPALANA
Sri. GURAJALA SRINIVASARAO
AP state Incharge Cell: 944150 03772

## లబ్దిదారులకు భీమా చెక్కు అందజేసిన జిల్లా కలెక్టర్



మంచిర్యాల బ్యూరో, ఫిబ్రవరి 10, ప్రజాపాలన :టాటా ఎ.ఐ.ఎ. లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ ద్వారా పాలసీ తీసుకొని మృతి చెందిన భుక్య రాజ్ నాయక్ భార్య భుక్య శారదకు భీమా చెక్కు అందజేసినట్లు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సముదాయంలో గల కలెక్టర్ చాంబర్ లో టాటా ఎ.ఐ.ఎ. లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ బ్రాంచ్ మేనేజర్ సూర రామకృష్ణారెడ్డి, అసిస్టెంట్ మేనేజర్ సుమలతరెడ్డితో కలిసి చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సెప్టెంబర్-2021లో భుక్య రాజు నాయక్ టాటా ఎ.ఐ.ఎ. లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీలో పాలసీ తీసుకొని 2వ సంవత్సరంలో అనారోగ్య కారణంగా మృతి చెందాడని, సంస్థ ప్రతినిధులు ఈ విషయమై స్పందించి వేగంగా భీమా చెల్లింపు చేయడం అభినందనీయమని అన్నారు. ఇంటి యజమాని భీమా తీసుకోవడం ద్వారా ఏదైనా అవాంఛనీయ ఘటన జరిగినప్పుడు కుటుంబానికి భరోసా ఉ ంటుందని, పిల్లల చదువులకు ఇబ్బందులు లేకుండా, ఆర్థిక సమస్యలు తలెత్తకుండా ప్రశాంత జీవనం గడిపేందుకు ఆస్కారం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టాటా ఎ.ఐ.ఎ. లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధులు, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ హైదరాబాద్ 2023 డైరీ ఆవిష్కరించిన డీజీపీ



హైదరారాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి ): శాంతిభద్రల పరిరక్షణలో మీడియా పాత్ర కీలకమని తెలంగాణ రాష్ట్ర డీజీపీ అంజనీ కుమార్ అన్నారు. హైదరాబాద్ ప్రెస్ క్లబ్ రూపొందించిన 2023 నూతన డైరీని శుక్రవారం నాడు తన కార్యాలయంలో డీజీపీ ఆవిష్కరించారు.శాంతి భద్రతల పరిరక్షణలో జర్నలిస్టులు తమకు సహరించాలని అయన సూచించారు.నూతన డైరీలోమీడియా సమాచారం పొందుపరచటం అభినందనీయమన్నారు. ప్రెస్ క్లబ్ హైదరాబాద్ అధ్యక్షుడు ఎల్.వేణుగోపాల నాయుడు,సంయుక్త కార్యదర్శులు రమేష్ వైట్ల,చిలుకూరి హరిప్రసాద్, కోశాధికారి ఏ. రాజేష్ తో పాటు ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు బి .గోపరాజు,రాఘవేందర్ రెడ్డి,టీ.శ్రీనివాస్ తదితరులు ఈ కార్య క్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా డీజీపీ అంజనీ కుమార్ ను నూతన పాలకమండలి తరపున అధ్యక్షులు వేణుగోపాలనాయుడు, పూల మొక్కను అందజేసి , శాలువాలతో సత్కరించారు . ప్రెస్ క్లబ్ నూతన పాలక మండలికి డీజీపీ శుభాకాంక్షలు తెలిపారు.

## శ్రీ అభయాంజనేయ స్వామి వారి విగ్రహ పునఃప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి హాజరైన కాంగ్రెస్ పార్టీ నాయకులు



కృష్ణాపురం గ్రామము లో శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమము లో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రంగా హనుమంతరావు మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు ధారా బాలరాజు మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు దుంప వెంకటేశ్వర రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు బిట్రఉద్దండయ్యా ఆదిములం శ్రీనివాసరావు మొదలగువారు పాల్గొన్నారు

## కాగజ్‌నగర్‌లో కోటి రూపాయలతో హరిత పార్కు

కాగజ్‌నగర్, ఫిబ్రవరి 10: కాగజ్‌నగర్ మున్సిపాల్టీ పరిధిలోని పెద్దవాగు సమీపంలో గ్రీన్‌బడ్జెట్ ని?ధులతో ఇకో(హరిత) ఫ్రెండ్లీ ఫ్యామిలీ పార్కు నిర్మించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. కోటి రూపాయల వ్యయంతో దీనిని నిర్మించనున్నారు. పట్టణ జనాభా పెరుగుతుండటంతో వాకింగ్, కిట్టిపార్టీలు, ఇతర చిన్నచిన్న ఫంక్షన్లు చేసుకునే వీలుండే విధంగా నిర్మించనున్నారు. ఇకో ఫ్రెండ్లీ ఫ్యామిలీ పార్కు నిర్మాణానికి పాలకవర్గ సభ్యులు ఆమోదం తెలిపారు. పెద్దవాగు సమీపంలో రెండున్నర ఎకరాల స్థలంలో ఈ పార్కును నిర్మించేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నారు. పార్కును నిర్మించే స్థలాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ప్రస్తుతం టెక్నికల్ అనుమతుల క్లియరెన్స్ రాగానే మార్చి మొదటి వారంలో ఈ పార్కుకు టెండర్లు పిలిచేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

## ఘనంగా స్నేహ గ్రూప్ చైర్మన్ కటికల శివభాగ్యారావు జన్మదినోత్సవ వేడుకలు















ఈ సందర్భంగా డాక్టర్ కటికల శివ భాగ్యారావు మాట్లాడుతూ అంబేద్కరిజం తో గిన్నిస్ ప్రపంచ రికార్డ్ సాధించిన జెబి రాజు వంటి వారి ఆశీర్వాదాలు ఉంటే ప్రపంచాన్ని జయించగలమని , పార్స్ ఆధ్వర్యంలో త్వరలోనే ఒక రాజకీయ పార్టీ వస్తుందని అసెంబ్లీలో తప్పకుండా మన ప్రాతినిధ్యం ఉ ండేలా కృషి చేస్తామని అదే ఆయనకు మనందరం తెలిపే కృతజ్ఞత అన్నారు.450 మంది స్నేహ సంస్థల సిబ్బంది అండదండలు , సహాయ సహకారాలు అందిస్తున్నందునే తాను బహుజన సమస్యలపై పోరాటం చేస్తున్నానన్నారు . రానున్న రోజుల్లో రాజకీయ పార్టీగా ఏర్పడుతున్న పార్స్ ఆధ్వర్యంలో మరింత మంది బహుజనులకు అండగా నిలబడనున్నట్లు,ముున్ముందు జరిగే రాజకీయ చదరంగంలో బహుజనుల గెలుపే పార్స్ గెలుపుగా చేయడంలో ఉద్యోగులు , బహుజన నాయకులు ఒక కవచంలా నిలబడి సహాయ సహకారాలు అందించాలన్నారు. అందరం కలిసికట్టుగా పోరాడితే 2024 లో గెలుపు మనదే అని అన్నారు . తనకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు . బహుజన రాజ్యాధికారమే లక్ష్యంగా ప్రతీ ఒక్కరు పూలె అంబెడ్కర్ రాజ్యాధికార సమితికి అండగా నిలవాలని పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమం లో జెబి రాజు , భీమరావు , రామదాసు , స్నేహ సంస్థల హెచ్ ఆర్ పద్మ శర్మ ,తెలంగాణ అంబెడ్కర్ సంఘం అధ్యక్షుడు ఐలయ్య , శివ రామకృష్ణ లతో పాటు స్నేహ ,మాస్టర్ కీ ఛానల్ ,ప్రజాపాలన జాతీయ తెలుగు దినపత్రిక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

## ఎర్రుపాలెం, మధిర మండలాల్లో పర్యటించిన మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



ఖమ్మం జిల్లా మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారు ఎర్రుపాలెం, మధిర మండలాల్లో పర్యటించారు. పర్యటనలో భాగంగా ఎర్రుపాలెం మండల పరిధిలోని కండ్రిక, బనిగండ్లపాడు, రామన్నపాలెం గ్రామాల్లో శుక్రవారం శుభకార్యాలలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు పలు కుటుంబాలను పరామర్శించారు. ముందుగా పెద్ద గోపవరం మాజీ ఎంపీటీసీ సామునూరి కృష్ణార్జున రాజు గారి కూతురు వివాహానికి హాజరై నూతన వధువును ఆశీర్వదించి పట్టు వస్త్రాలు బహుకరించారు. అనంతరం బనిగండ్లపాడు గ్రామంలో ఇటీవల మృతి చెందిన శీలం వెంకటేశ్వర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలేసి ఘనంగా నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అదే గ్రామంలో సిలువేరు కుటుంబాన్ని, పున్నారెడ్డి కుటుంబాన్ని పరామర్శించారు. రామన్నపాలెం వెన్నపూస సైదా రెడ్డి కుమారుడు జీవన్ రెడ్డి, అఖిల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి పట్టు వస్త్రాలు బహుకరించారు అదే గ్రామంలో తల్లపరెడ్డి రామకోటారెడ్డి గారు ఇటీవలే కంటి ఆపరేషన్ చేయించుకోగా ఆయన ఇంటికి వెళ్ళి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మధిర లోని పివిఆర్ ఫంక్షన్ హాల్ నందు జరుగుతున్న చింతకాని మాజీ ఎంపీపీ నారపోగు వెంకటేశ్వర్లు గారి కుమారుడి నిశ్చితార్థ వేడుకకు హాజరై కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమాల్లో డిసిసిబి డైరెక్టర్ ఐలూరి వెంకటేశ్వర రెడ్డి, డాక్టర్ కోటా రాంబాబు, జడ్పిటిసి శీలం కవిత, దేవిశెట్టి రంగారావు, పెద్ద గోపవరం సొసైటీ అధ్యక్షులు శీలం అక్కిరెడ్డి, మాజీ జెడ్పిటిసి అంకసాల శ్రీనివాసరావు, %ూాజూ% చైర్మన్ కటికల సీతారామి రెడ్డి, శీలం వీరవెంకటరెడ్డి, చావలి రామరాజు, యర్రగుంట రమేష్, అమరవాది సత్యనారాయణ రెడ్డి, భాగం నాగేశ్వరరావు, చిలకా వెంకటేశ్వర్లు, కొత్తపల్లి విద్యాసాగర్, ప్రశాంత్,శీలం వెంకట్రామిరెడ్డి, రాజుపాలెం మాజీ సర్పంచ్ వెన్నపూస వెంకట్ రెడ్డి, బుచ్చిరెడ్డి పాలెం ఉప సర్పంచ్ ఇనపనూరి నాగేశ్వరావు,గూడూరు రమణారెడ్డి, గూడూరు నర్సింహా రెడ్డి,రేమిడిచర్ల సర్పంచ్ పురుషోత్తమ రాజు, రేమిడిచర్ల ఎంపీటీసీ వెంకయ్య,బుర్ర నారాయణ, నరసింహారెడ్డి, సిలివేరు వెంకటేశ్వర్లు, నర్సిరెడ్డి, శీలం శ్రీనివాస్ రెడ్డి,బాలాజీ రెడ్డి,కోపూరు నరేష్, ఆనంద్ కుమార్, సత్యనారాయణ రెడ్డి, ఎదురు కృష్ణారెడ్డి, బండారు వెంకటరావు, బండారు శ్రీనివాసరావు,తల్లపరెడ్డి నర్సిరెడ్డి,లక్కిరెడ్డి నర్సిరెడ్డి,వెంకటప్పారెడ్డి, శీలం వెంకటేశ్వర రెడ్డి, బుచ్చిరెడ్డి పాలెం మాజీ సర్పంచ్ నర్సింహా రావు, జంగా శ్రీనివాస్ రెడ్డి,చిట్టిబొమ్మల శ్రీనివాస్ రావు, శీలం శ్రీనివాస్ రెడ్డి, యన్నం పిచ్చి రెడ్డి, శీలం లింగారెడ్డి, అక్కినపల్లి నాగేశ్వరరావు, గుండ్ల రత్నబాబు పొంగిలేటి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## గుబాళింపుపై ఫోకస్

(మొదటి పేజీ తరువాయి)

ఈ ఆదివారంతో శాసన సభ బడ్జెట్ సమావేశాలు ముగియనున్నాయి. 17వ తేదీన తెలంగాణ నూతన సచివాలయ భవనాన్ని ప్రారంబించాలని ముుహుర్తాన్ని ఇప్పటికే ఖరారు చేసిన సంగతి తెలిసిందే. ఈ కార్యక్రమానికి వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు పార్టీల కీలక నేతలను సీఎం ఆహ్వానించారు. వారంతా వస్తున్నట్టు సమ్మతి కూడా తెలిపారు. హిదరాబాద్ వస్తున్న తమిళనాడు, ఢిల్లి%ు%, పంజాబ్ రాష్ట్రాల ముఖ్యమంత్రులు స్టాలిన్, అరవింద్ కేజ్రీవాల్, భగవత్‌సింగ్ మాన్, బీహార్ ఉప ముఖ్యమంత్రి తేజస్వి యాదవ్, కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి కుమారస్వామి, ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి అఖిలేష్ యాదవ్‌తో సహా వివిధ రాష్ట్రాల నుంచి వస్తోన్న ఆయా పార్టీల కీలక నేతలు, రైతు సంఘాల ప్రముఖులతో ప్రగతి భవన్‌లో సమావేశమై జాతీయ రాజకీయాలపై చర్చించాలని భారాస చీఫ్ కేసీఆర్ భావిస్తున్నారు. ఉ దయం సచివాలయ భవనం ప్రారంభించిన అనంతరం అతిధులకు ప్రగతిభవన్‌లో కేసీఆర్ విందు కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఇది ముగిశాక అక్కడే వారితో జాతీయ రాజకీయాలపై చర్చించనున్నట్టు భారాస వర్గాలు చెబుతున్నాయి. అదే రోజు సాయంత్రం సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో నిర్వహిస్తున్న బారాస భారీ బహిరంగ సభలో సీఎం కేసీఆర్ జాతీయ రాజకీయాలపైనే కీలక ప్రసంగం చేయనున్నట్టు సమాచారం.

కర్ణాటక, ఒడిశాలలో సభలు

నాందేడ్ సభ విజయవంతం కావడంతో ఇంత కన్నా మిన్నగా కర్ణాటక, ఒడిశాలలో భారాస బహిరంగ సభల నిర్వహిణకు కసరత్తు చేస్తున్నట్టు సమాచారం. కర్ణాటకలో త్వరలో జరిగే అసెంబ్లి%ు% ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని సభకు విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేసి భారీ ఎత్తున జన సమీకరణ చేయాలని భావిస్తున్నట్టు సమాచారం. రాష్ట్రంలోని గుల్బర్గా, బెంగళూర్ నగర పరిసర ప్రాంతం లేదా బళ్లారిలలో సభను నిర్వహిస్తే ఎలా ఉంటుందన్న అంశంపై సమాలోచనలు జరుపుతున్నట్టు సమాచారం. ఒడిశా రాజధాని భువనేశ్వర్‌లో బహిరంగసభను నిర్వహించాలని ఆ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి గిరిధర్ గమాంగ్ ప్రతిపాదించారు. భారాస రాష్ట్ర కార్యాలయాన్ని ప్రారంభించి అదే రోజున బహిరంగ సభ ఏర్పాటు చేసేందుకు గమాంగ్ ఏర్పాట్లు చేస్తున్నారు. ఒడిశా భారాస రాష్ట్ర కార్యాలయం ఏర్పాటుకు ఇప్పటికే రెండు అద్దె భవనాలను గుర్తించిన గమాంగ్, అందులో ఒక భవనాన్ని ఎంపిక చేసే పనిలో వున్నారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన మాజీ మంత్రి రావెల కిషోర్‌బాబు భువనేశ్వర్‌లో మకాం వేసి పార్టీ కార్యాలయం భవన ఎంపిక బహిరంగ సభ ఏర్పాట్లపై చర్చిస్తున్నారు. కర్ణాటక రాష్ట్రంతో పాటు ఒడిశా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో వరుస సభలను నిర్వహించాలని భారాస ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్టు చెబుతున్నారు. ఆంధ్ర ప్రదేశ్‌లో రాయలసీమ, కోస్తా, ఉత్తరాంధ్రలలో విడివిడిగా బహిరంగ సభలు నిర్వహించే అంశంపై భారాసలో చర్చోపచర్చలు జరుగుతున్నట్టు సమాచాచారం. తొలుత విజయవాడ లేదా గుంటూరు కేంద్రంగా తొలి సభను జరిపి నెల లేదా రెండు నెలల విరామం తర్వాత మిగిలిన సభలను జరపాలన్న యోచనలో భారాసా అధినాయకత్వం ఉన్నట్టు చెబుతున్నారు.

## పోరుగడ్డపై పేగుబంధమున్న నేతన్నలందరినీ బతికించుకుంటున్నం: కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)

చేనేత కార్మికులను సావగొట్టాలని కేంద్రం ఆలోచన..

'ఈ ఎనిమిదేళ్లలో తీసుకున్న అనాలోచిత నిర్ణయాలు పెద్ద లిస్టే ఉన్నది. ప్రస్తుతం ఉన్న కంటే ముందు 14 మంది ప్రధానులు పని చేశారు. ఏ ప్రధాని చేయని ఆలోచన.. మోదీ చేశారు. చేనేత ఉత్పత్తులపై 5శాతం పన్ను విధించాలని నిర్ణయం తీసుకోవడంతో పాటు ఎన్నిసార్లు చెప్పినా.. లక్షల ఉత్తరాలు రాసిన ఇప్పటి వరకు ఉలుకూ పలుకు లేకుండా ఉ ండడం శోచనీయం. 5శాతం పన్నును 12శాతం వేసి చేనేత కార్మికులను సావగొట్టాలని ఆలోచన చేస్తున్నట్లుగా వినబడుతున్నది. ఇకనైనా 5శాతం పన్నును విరమించుకొని జీరోకు మార్చి.. గతంలో ఉన్న సంప్రదాయాన్ని కొనసాగాలని రాష్ట్రంలోని చేనేత కార్మికులందరి తరఫున హృదయపూర్వకంగా కేంద్రానికి విజ్ఞప్తి చేస్తున్నా.కేంద్రం ఎన్నో తప్పుడు నిర్ణయాలు తీసుకున్నది. ఆలిండియా హ్యాండీ క్రాఫ్ట్ బోర్డు రద్దు చేశారు. ఆల్ ఇండియా పవర్‌లూం బోర్డు చేయడంతో దాని కింద పని చేసే ఎనిమిది టెక్స్‌టైల్ పరిశోధనా సంస్థలు నిర్వీర్యం అయ్యాయి. జాతీయ హ్యాండ్ లూమ్ బోర్డు, ఆల్ ఇండియా జూట్ బోర్డు హైదరాబాద్‌లో ఉన్న కార్యాలయాన్ని తొలగించారు. చేనేత సహకార సంఘం సభ్యుల థ్రిఫ్ట్ ఫండ్ పథకంలో కేంద్రం వాటా నాలుగుశాతం ఉంటే దాన్ని రద్దు చేశారు. చేనేత కార్మికుల కోసం ఉద్దేశించిన లాంబార్డ్ హెల్త్ ఇన్సురెన్స్, భూంకార్ బీమా యోజన పథకం, హౌస్ కం షెడ్ పథకాలు రద్దు చేయడంతో పాటు మార్కెటింగ్ ఇన్సెంటివ్ పథకం నిబంధనలు తొలగించి అందని ద్రాక్షలా మార్చింది. శుష్క వాగ్ధాలు, రిక్త హస్తాలు ఉన్నట్లుంది' అంటూ మండిపడ్డారు.

ఎక్కని కొండలేదు.. మొక్కని బండలేదు..

'దేశవ్యాప్తంగా నేతన్నల కడుపు కేంద్రం కొడుతున్నది. ఉమ్మడి ఏపీలో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నెల్లూరు వెంకటగిరిలో ఉండేది. రాష్ట్రం ఏర్పాటు తర్వాత ఇక్కడ నేతన్నల పిల్లల భవిష్యత్ కోసం ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఏర్పాటు చేయాలని పదిసార్లు కోరాను. ముఖ్యమంత్రి కేసీఆర్ విజ్ఞప్తి చేసినా ఫలితం శూన్యం. నేషనల్ టెక్స్‌టైల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ కావాలని కోరినా స్పందన లేదు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ప్రాతినిథ్యం వహిస్తున్న కరీంనగర్ లోక్‌సభ నియోజకవర్గ పరిధిలో సిరిసిల్ల, కమలాపూర్, జమ్మికుంట, చొప్పదండిలోని గర్షకుర్తి ప్రాంతంలో నేతన్నలుంటాయి.

ఒకసారి కాదు ఎనిమిదేళ్లుగా 'ఎక్కని కొండలేదు.. మొక్కని బండలేదన్నట్టు' ఎవరు కేంద్రంలో మంత్రి ఉంటే కలిశాం. సిరిసిల్లకు మెగా పవర్‌లూం క్లస్టర్ మంజూరు చేయాలని, జమ్మికుంట, కమలాపూర్‌కు హ్యాండ్‌లూం క్లస్టర్‌లు ఏర్పాటు చేయాలని మొత్తుకున్నా స్పందన లేదు. బీజేపీ ఎంపీ కరీంనగర్ నుంచి ప్రాతినిథ్యం వహిస్తున్నా ఫలితం శూన్యం. కేంద్రం ప్రభుత్వం నేతన్నలకు వాతలు పెడుతూ పోతుంటే.. రాష్ట్ర ప్రభుత్వం కొత్త కార్యక్రమాలు తీసుకువచ్చాం. చేనేత మిత్ర పథకం కింద భారతదేశం మొత్తంలో నూలు, రసాయనాలపై 50శాతం సబ్సిడీ ఇస్తున్న ఒకే ఒక రాష్ట్రం తెలంగాణ, ఒకే ఒక ముఖ్యమంత్రి కేసీఆర్' అన్నారు.

ఇది మా ప్రభుత్వం ఘనత..

'చేనేతన్నకు చేయూత పథకంతో కార్మికుడి సామాజిక భద్రత తెచ్చాం. పవర్‌లూం కార్మికుల కోసం థ్రిఫ్ట్ పథకం కింద రూ.100కోట్లు కరోనా సమయంలో బక్కచిక్కిన 25వేల నేతన్న కుటుంబాలకు లాభం చేకూరింది.

# దృఢ సంకల్పంతో ఉద్యోగం సాధించాలి

## రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్

వికారాబాద్ బ్యూరో 10 ఫిబ్రవరి ప్రజాపాలన : దృఢ సంకల్పంతో పోటీ పరీక్షల్లో ఉద్యోగ సంపాదనే ధ్యేయంగా ముందుకు వెళ్లాలని రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు శుభప్రదం పటేల్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తాండూర్ డివిజన్ బీసీ స్టడీ సర్కిల్ లో గ్రూప్-3, 4 శిక్షణ పొందిన విద్యార్థులకు పుస్తకాల పంపిణీ కార్యక్రమానికి కమిషన్ సభ్యులు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా శిక్షణ పొందిన యువతి యువకులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సాధించిన తర్వాత నిరుద్యోగ సమస్యను తీర్చేందుకు జోనల్ వ్యవస్థను తీసుకువచ్చి 95 శాతం స్థానికులకే ఉద్యోగం వచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే లక్ష 32 వేల ఉద్యోగాలను ఇవ్వడం జరిగిందని స్పష్టం చేశారు. ప్రస్తుతం వివిధ శాఖలలో ఖాళీగా ఉన్న 90 వేల పోస్టులను భర్తీ చేసేందుకు నోటిఫికేషన్లు ఇచ్చారన్నారు. గ్రూప్-3,4 లో 10,500 ఉద్యోగాలను భర్తీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రైవేటు కేంద్రాల్లో ఇప్పుడిప్పుడు శిక్షణలు మొదలుపెట్టారని, జిల్లాలో మూడు నెలల ముందు నుండే సంబంధిత సబ్జెక్టుల పైన శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. శిక్షణ పొందిన యువత తప్పనిసరిగా పెద్ద మొత్తంలో ఉద్యోగాలు సంపాదించి జిల్లాకు మంచి పేరు తెస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఉద్యోగ నియామకాల ప్రక్రియ ఎటువంటి అపనమ్మకం, అపోహలకు తావీయకుండా నిజాయితీగా చేపట్టడం జరుగుతుందని యువతకు భరోసా ఇచ్చారు. ప్రభుత్వం ప్రత్యేకంగా గ్రామీణ ప్రాంతాల పేదలకు పోటీ పరీక్షల్లో తర్ఫీదు నిచ్చేందుకుగాను బీసీ స్టడీ సర్కిల్ ద్వారా శిక్షణ ఇచ్చి వివిధ అంశాల్లో నిపుణులైన వారిచే నాణ్యమైన స్టడీ మెటీరియల్ ను సిద్ధం చేసి అందించడం జరిగిందని ఆయన తెలిపారు. ప్రైవేటు కోచింగ్ సెంటర్లకు దీటుగా బీ.సీ. స్టడీ సర్కిల్స్ ద్వారా శిక్షణ ఇవ్వడం జరిగిందని కమిషన్ సభ్యులు తెలిపారు.

జిల్లాలో రెండు బీసీ స్టడీ సర్కిళ్లను ఏర్పాటు చేసుకోవడం జరిగిందని జిల్లా కేంద్రంతో పాటు తాండూరు డివిజన్ లో స్టడీ సర్కిల్ ఏర్పాటు చేసుకొని 95 మందికి పోటీ పరీక్షలకు శిక్షణ తీసుకోవడం సంతోషదాయకమని కమిషన్ సభ్యులు ఈ సందర్భంగా అన్నారు. తాండూరు ప్రాంతానికి స్టడీ సర్కిల్ ఏర్పాటుకు కృషి చేసిన బీ.సీ. కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్ కు శిక్షణ పొందిన తాండూర్ యువతీ, యువకులు కృతజ్ఞతలు తెలిపారు. స్టడీ సర్కిల్ ఏర్పాటుతో మారుమూల ప్రాంతాల్లో ఉన్న మాకు ఎంతగానో ఉపయోగపడిందని అన్నారు. ఇక మీదట మాలాంటి నిరుద్యోగులకు స్టడీ సెంటర్ ఎంతగానో ఉపయోగపడుతుందని వారు అభిప్రాయపడ్డారు. పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి అశోక్ కుమార్, డి బి సి డబ్ల్యూ ఉపేందర్, అసిస్టెంట్ బీ సి డబ్ల్యూ భీమ్ రాజ్, బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.




## అంగన్ వాడీలో శ్రీమంతాలు. అన్నప్రాసన వేడుకలు



తల్లాడ, ఫిబ్రవరి 10 (ప్రజా పాలన న్యూస్): మండలంలోని అన్నారుగూడెం ఆర్. సైదమ్మ అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శి%శీ%చిన సర్కిల్ పరిధి సూపర్ వైజర్ హబీ మున్నిశా బేగం. సూపర్ వైజర్ మాట్లాడుతూ ప్రతి వివాహిత పేరు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలి నెలలు నిండినది మొదలుకుని ఆశా కార్యకర్తల సహకారంతో తప్పని సరిగిన పరిధి అంగన్వాడీ ఉపాధ్యాయురాలీ సేవలు సలహాలు చుచనలు పాటించి వారి సేవలను సద్వినియోగం చేసుకోవాలంటూ గర్భిణీ బాలింతల చిన్నారుల తల్లులకు తీసుకోవలసిన ఆహారం పాటించవలసిన జాగ్రత్తలుపై పలు ఆరోగ్య అంశాలపై అవగాహన కల్పించి శ్రీమంతాలు అన్నప్రశ్న కార్యక్రమాలూ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేంద్రం నిర్వాహకులు ఉపాధ్యాయురాలు ఆర్ సైదమ్మ, రాజేశ్వరి, సూపర్ వైజర్ కీ ధన్యవాదాలు తెలిపారు.

**PADMAVATHI CO-OPERATIVE URBAN BANK LTD.**
(T.A.1454)
H.No.4-3-188 & 189, First Floor, Hill Street, Mahankali Street, Secunderabad-500 003,
Ph: 040-2789 6789, 2781 0234;
E-mail:care@padmavathibank.com
**EXTENSION COUNTER:**
St. Domnics High School, Saleemnagar, Malakpet, Hyderabad- 500 036, Ph:040-2455 1407

**NOTICE OF THE SPECIAL GENERAL BODY MEETING**

Notice is hereby given to all concerned that the **Special General Body Meeting of Padmavathi Cooperative Urban Bank Ltd.,** (T.A.1454) will be held on Sunday the 26.02.2023 at the Bank premises at D.No. 4-3-188 & 189, Ist floor, Hill Street, Mahankali Street, Secunderabad - 500 003 at 11.30 A.M. to transact the following business.

1. To review the performance of the Bank for the period from 01.07.2022 to 31.01.2023;
2. To approve admission of members, allotment of shares and refund of share capital from 01.07.2022 to 31.01.2023.
3. To approve the loans and advances sanctioned from 01.07.2022 to 31.01.2023.
4. To approve investment of surplus funds / withdrawals in term deposits with other Banks, Mutual Funds from 01.07.2022 to 31.01.2023.
5. To approve and ratify the actions taken by the Board from 01.07.2022 to 31.01.2023.
6. To discuss about appointment of Statutory Auditors by the RBI for the year 2022-2023. (Recommendation for appointment of Statutory Auditor submitted to RBI).
7. To consider any other subject with the permission of the Chairman.

(BY ORDER OF THE BOARD OF DIRECTORS)

**Place : Secunderabad** Sd/-
**Date : 10.02.2023** (C.Venkateshwar Rao)
Chairman

Note:
If any clarification is required in General Body, 7 days advance intimation may please be given to the Bank. Admission is restricted to members only.

# స్థానిక వైద్యులకు ప్రాధాన్యత ఇవ్వాలి

**1996 కంటే ముందు ప్రభుత్వ వైద్యులకు ప్రైవేట్ ప్రాక్టీస్**

**1996 తర్వాత నియామకమైన ప్రభుత్వ వైద్యులకు ప్రైవేట్ ప్రాక్టీస్ లేదు**

**కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైద్య కళాశాలలో వాటా ఎంత**

**అసెంబ్లీ సమావేశాలలో వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ప్రశ్నావళి**



వికారాబాద్ బ్యూరో 10 ఫిబ్రవరి ప్రజాపాలన : స్థానిక ప్రభుత్వ వైద్యులకు నియామకాలలో ప్రథమ ప్రాధాన్యత ఇస్తే వైద్య సేవలు అందించడానికి ఎక్కువగా అవకాశాలు ఉంటాయని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. శుక్రవారం అసెంబ్లీ సమావేశాలలోని ప్రశ్నోత్తరాల సమయంలో వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ శాసనసభ అధ్యక్షుడు పోచారం శ్రీనివాస్ రెడ్డి ద్వారా సంబంధిత శాఖల మంత్రులకు ప్రశ్నల పరంపరను కొనసాగించారు. వికారాబాద్ ఎమ్మెల్యే ప్రశ్నావళిని సంధించే ముందు శాసనసభ అధ్యక్షుడు పోచారం శ్రీనివాస్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పాత, కొత్త వైద్య కళాశాలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వాటా వివరాలు తెలపాలని స్పష్టం చేశారు. డబుల్ ఇంజన్ రాష్ట్ర ప్రభుత్వాలలో కాంగ్రెస్ ప్రభుత్వ రాష్ట్రాలలో వైద్య కళాశాలల పరిస్థితిని తెలపాలని అన్నారు. గ్రామీణ ప్రాంత ప్రభుత్వ వైద్యులకు హెచ్ఆర్ఏ తక్కువగా ఉండడం, బదిలీలు ఎప్పుడు అవుతాయో తెలియని సందిగ్ధావస్థలో ఉన్నారని తెలిపారు. పట్టణ ప్రాంతాలలో విధులు నిర్వహించే ప్రభుత్వ వైద్యులకు హెచ్ఆర్ఏ ఎక్కువగా వస్తున్నదని వివరించారు. గ్రామీణ ప్రాంత వైద్యులకు రెగ్యులర్ బదిలీలు, అదనంగా ఆర్థిక వనరులు కల్పించే విషయంలో ఆలోచించాలని సూచించారు. ప్రభుత్వ వైద్యులు ప్రైవేట్ ప్రాక్టీస్ చేయరాదనే నిబంధనను తెస్తున్నట్లు సమాచారం. కాకపోతే 1996 కంటే ముందు ప్రభుత్వ వైద్యులుగా నియామకమైన వారు ప్రైవేట్ ప్రాక్టీస్ చేసుకోవచ్చని, 1996 తర్వాత ప్రభుత్వ వైద్యులుగా నియామకమైన వారు ప్రైవేట్ ప్రాక్టీస్ చేసుకోరాదనే నియమంలో స్పష్టత ఇవ్వాలన్నారు. వైద్య కళాశాలలో ప్యారామెడికల్ కోర్సులను ఎప్పటి నుండి ఏఏ కోర్సులను చేర్చనున్నారో స్పష్టత ఇవ్వాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాలలో విధులు నిర్వహించే ప్రభుత్వ వైద్యులకు స్థానికులకే ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. వికారాబాద్ ప్రాంతానికి వైద్య కళాశాల వచ్చింది. వికారాబాద్ ప్రాంతానికి చెందిన ప్రభుత్వ వైద్యుడు రాంచందర్ నిజామాబాద్ ఆసుపత్రిలో సర్జన్ గా విధులు నిర్వహిస్తున్నారు. నా స్నేహితుడు వైద్యుడు వేదవ్యాస్ మంచిర్యాల లో విధులు నిర్వహిస్తున్నారని స్పష్టం చేశారు. డెంటల్ కళాశాలల సంఖ్యను పెంచాలని సూచించారు. మోమిన్పేట్ హాస్పిటల్ కు ఒక కోటి 56 లక్షలు నిధులు భవన నిర్మాణానికి మంజూరు చేసిన సీఎం కేసీఆర్ కు వైద్య శాఖ మంత్రి హరీష్ రావుకు ధన్యవాదాలు తెలిపారు. వికారాబాద్ వైద్య కళాశాలలో తరగతులు ఎప్పటినుండి ప్రారంభమవుతాయని ప్రశ్నించారు. నర్సింగ్ కళాశాల తో పాటు డెంటల్ కళాశాలను కూడా మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. పల్లె దవఖానాలు కేరెల్లి నాగారం తొర్మామిడి గ్రామాలలో ఏర్పాటు చేయాలని సంబంధిత శాఖ మంత్రిని అడిగితే సానుకూలంగా స్పందించారని గుర్తు చేశారు. మర్పల్లి మండలానికి చెందిన సిరిపురం, కలో?డ, బార్వాది గ్రామాలలో వైద్యులను నియమించాలని కోరారు.

## కేంద్ర బడ్జెట్ పత్రాలు దగ్ధం చేసిన ప్రజా సంఘాలు



ఫిబ్రవరి 10 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో సిఐటియు వ్యవసాయ కార్మిక సంఘాల రైతు సంఘాల ఆధ్వర్యంలోకేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ సాధారణ ప్రజలకు మొండి చెయ్యి చూపించింది. సీఐటీయూ, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం ఆధ్వర్యం లో స్థానిక తెలంగాణ తల్లి విగ్రహం దగ్గర బడ్జెట్ పత్రాలు దగ్ధం చేసిన నాయుకులు లిశీలం నరసింహారావు,తెలాప్రోలు రాధాక్రిష్ణ,మందా సైదులుమాట్లాడు కేంద్రం కార్మికులుపై సాధారణ ప్రజలపై పన్నుల భారం పెంచి కార్పొరేట్ కంపెనీల కు రాయితీలు ప్రోత్సాహకాలు ఇస్తున్నారని అన్నారు.ఉపాధి హామీ పథకం కు పెద్ద సంఖ్యలో నిధులు కోత పెట్టారు.ప్రజల ఉపాధికి గండి కొట్టారు. రైతులకు ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీ పూర్తిగా ఎత్తివేసి ఎరువులు పురుగు మందులు ధరలు విపరీతంగా పెంచే అవకాశం ఏ్పడుతుంది అన్నారు.రైతాంగం పండించిన పంటలు కు గిట్టుబాటు ధరలు హామీ రావటం కోసం ఎలాంటి నిధులు కేటాయించలేదని అన్నారు. కాబట్టి కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ సాధారణ ప్రజలకు ఏలాంటి ప్రయోజనం లేక పొగ తీవ్ర ఆర్థిక ఈబ్బందులు లోకి నెట్టివేస్తుంది.కాబట్టి ఈ బడ్జెట్ పత్రాలు ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో దగ్ధం చేసి నిరసన కార్యక్రమం లో ఐద్వా జిల్లా నాయకులు మండవ ఫణీంద్ర కుమారి సీఐటీయూ నాయుకులు పడకంటీ మురళి వుట్లా

## విద్యార్థులు సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలి



మధిరరూరల్ ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో శుక్రవారం నాడుతేళ్ల వసంతయ్య స్మారక ప్రభుత్వ ఉన్నత పాఠశాలను, తేళ్ల వసంతయ్య కుమారుడు, అమెరికా వాసి వెంకటేశ్వర రావు తమ సతీమణి డాక్టర్ నళినాక్షి, కుమారుడు డాక్టర్ మల్లిక్, కుమార్తె డాక్టర్ స్వాతి, ఇతర కుటుంబ సభ్యులతో సహా సందర్శిం చారు. దివంగత వసంతయ్య విగ్రహానికి పూల మాలలు వేసి, నివాళులు అర్పించారు. ప్రధాన ఉపాధ్యాయులు, అధ్యాపక సిబ్బంది, పూర్వ విద్యార్థి సంఘ బాధ్యులతో మాట్లాడి, పాఠశాల పురోగతి గురించి తెలుసుకున్నారు. ఈ విద్యాసంస్థకు తమ "తేళ్ల నల్లూరి ఫామిలీ ట్రస్ట్" ద్వారా కల్పించిన సౌకర్యాలను సద్వినియాగం చేసుకుని, బాగా చదివి, అభివృద్ధిలోకి రావాలని, ఆకాంక్షించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని, పూర్వ విద్యార్థి సంఘ బాధ్యులు, పాఠశాల సిబ్బంది, వెంకటేశ్వరరావు కుటుంబ సభ్యులను, శాలువలతో ఘనంగా సత్కరించి, వారు అందించిన సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో, పుతుంబాక శ్రీకృష్ణప్రసాద్, మాధవరపు నాగేశ్వరరావు, చేరుపల్లి శ్రీధర్, హెచ్.ఎమ్. నారాయణ, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు: మాధవరపు నాగేశ్వరరావు, ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు

"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే, మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
—డా. బి.ఆర్ అంబేడ్కర్



BUSINESS v/s SOCIAL ENGINEERING

20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?
మీరే చెప్పండి

BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్ట్నర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు

SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.

స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది

అంబేడ్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేద్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం

అంబేడ్కర్ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది

మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
—డా. బి.ఆర్ అంబేడ్కర్

జై పూలే జై భీమ్ జై బహుజన జై భారత్

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

సంపాదకీయం

శనివారం 11, ఫిబ్రవరి 2023

# నిఘా ఒక సాకు...!

ఏ దేశ గగన తలంలోనైనా అనుమతి లేకుండా ఇతర దేశాల విమానాలు ఎగరటం, అవీ నిఘా తరహా విమానాలైతే సదరు దేశాలపై దాడితో సమానమే. అయితే కంటికి కనిపించని వస్తువును కూడా పసిగట్టగల పరిజ్ఞానం అమెరికా వద్ద ఉందన్న సంగతి తెలిసి కూడా మూడు బస్సులంత పరిమాణం గల బెలూన్ను...అనుమతి లేకుండా అమెరికా గగనతలం మీద నిఘా కోసం చైనా పంపిందని ఎవరైనా అంటే చేసేదేమీ లేదు. తమ మీద నిఘా కోసం చైనా పంపిన పెద్ద బెలూన్ను కూల్చివేసినట్లు అమెరికా ప్రకటించింది. ఈ ఉదంతాన్ని సాకుగా చూపుతూ నిరసనగా ఫిబ్రవరి ఆరున జరపాల్సిన చైనా సందర్శనను వాయిదా వేసుకున్నట్లు అమెరికా విదేశాంగ మంత్రి బ్లింకెన్ ప్రకటించాడు. ఈ సందర్భంగా అమెరికాలో పెద్ద డ్రామా నడిచింది. దాన్నొక పెద్ద ఉదంతంగా అమెరికా, ప్రపంచం ముందు ఉంచేందుకు నానా హడావుడి చేసి, ముందుగా ప్రచారదాడికి పాల్పడ్డారు. వాతావరణాన్ని విశ్లేషించేందుకు తాము పంపిన బెలూన్ గాలి తీవ్రత కారణంగా అదుపు తప్పి అమెరికా గగనతలం లోకి ప్రవేశించింది తప్ప కావాలని పంపిందో మరొకటో కాదని, దాన్ని కూల్చివేసి అమెరికా అతిగా స్పందించిందని చైనా విమర్శించింది. అది వాతావరణం కోసం కాదు తమ మీద నిఘా కోసమే పంపినందున కూల్చివేసినట్లు అమెరికా చెబుతోంది. ఏది నిజమో కాదో తరువాత ఎప్పుడో వెల్లడి అవుతుంది. నిజానికి ఈ ఉదంతం అమెరికా–చైనా మధ్య ఇప్పటికే ఉన్న వివాదాల పుస్తకంలో మరొక అధ్యాయానికి నాంది పలికింది. ఇతర దేశాలపై నిఘా అంకానికి తెరతీసింది, ప్రపంచానికి నేర్పింది అమెరికానే. నూటికి నూరు శాతం ఖ్యాతి దానికే దక్కాలి. దొంగ కళ్ల బెలూన్లను, విమానాలను పంపి వాటిని, ఎగిరే పళ్లాలు, గ్రహాంతర వాసులుగా ప్రపంచాన్ని నమ్మించటమే కాదు, పలు సినిమాలు తీసి జనం మీదకు వదిలింది కూడా అమెరికన్లే అన్నది దాచేస్తే దాగదు. పిల్లలు ఆడుకొనే బంతిని కూడా గగన తలం నుంచి స్పష్టమైన ఫొటోలను తీయగల ఉపగ్రహాలను నేడు అనేక దేశాలు తిప్పుతున్నది తెలిసిందే. అరుణాచల్ ప్రదేశ్ లోని మన ప్రాంతంలో చైనా గ్రామాలను నిర్మిస్తున్నదంటూ అమెరికా పంపిన చిత్రాల సంగతి తెలిసిందే. ఆ గ్రామాలను తమ ప్రాంతంలోనే చైనా నిర్మించినప్పటికీ వక్రీకరించి మనలను ఎగదోసేందుకు అమెరికా చూసింది. దేశాల మధ్య పరస్పరం విశ్వాస లేమి, ఆధిపత్యం కోసం ఎత్తులకు పైఎత్తులు వేస్తున్న స్థితిలో బెలూన్లతో సహా రకరకాల నిఘా అన్నది బహిరంగ రహస్యం. రెండవ ప్రపంచ పోరు తరువాత అనేక దేశాల మీదకు అమెరికన్లు బెలూన్లు వదిలారు. వాతావరణం కోసం వదిలినవి కూడా వాటిలో కొన్ని ఉండవచ్చు. దేన్ని ఎందుకోసం వదిలిందీ ఇదమిద్ధంగా చెప్పలేము. ప్రపంచాన్ని తప్పుదారి పట్టించటంలో అమెరికాను మించింది లేదు. ఇరాక్‌లో లేని మారణాయుధాల గుట్టల గురించి ప్రచారం చేసి దాని మీద దాడికి దిగి అధ్యక్షుడు సద్దామ్ హుస్సేన్‌ను హతమార్చింది. తరువాత ఎలాంటి మారణాయుధాలు లేవని ప్రకటించింది. తానే సృష్టించిన తాలిబాన్లనే మతోన్మాదులు ఏకుమేకుగా మారటం, తమ మీదకే ఎదురు తిరిగిందీ మన కళ్ల ముందే జరిగింది. అంతకు ముందు ఆఫ్ఘనిస్తాన్ విముక్తి వీరులుగా చిత్రించిందీ, ఆయుధాలు ఇచ్చిందీ, తరువాత ఉగ్రవాదులని ప్రచారం చేసి అణచివేసే పేరుతో రెండు దశాబ్దాల పాటు అక్కడ తిష్టవేసి, చివరికి వారితోనే రాజీ చేసుకొని పారిపోయింది అమెరికా అన్నది తెలిసిందే. అందువలన అమెరికా నందంటే నంది పందంటే పంది అని నమ్మాల్సిన పని లేదు. ప్రతి దేశమూ తన జాగ్రత్తలను తాను తీసుకుంటున్నది. వాతావరణం గురించి పరిశోధించేందుకు పంపిన యు–2 అనే తమ విమానం టర్కీలో కనిపించకుండా పోయిందని పైలట్ మరణించినట్లు 1960లో అమెరికా అధ్యక్షుడు ఐసెన్ హొవర్ ప్రకటించాడు. అందరూ నిజమే అని నమ్మారు. కానీ కొద్ది రోజుల తరువాత సదరు విమాన పైలట్ ఫ్రాన్సిస్ గారీ పవర్స్ తమ వద్ద ప్రాణాలతో ఉన్నాడని నాటి సోవియట్ నేత కృశ్చేవ్ ప్రకటించి అమెరికా గాలితీశాడు. ఆ నిఘా విమానాన్ని ఆ ఏడాది మే ఒకటవ తేదీన సోవియట్ క్షిపణులు కూల్చి వేశాయి, పైలట్ బతికాడు. దాన్ని పంపింది నిజమే అని తరువాత ఐసెన్ హొవర్ అంగీకరించినా కనీసం విచారం కూడా ప్రకటించలేదు. తరువాత రెండు దేశాల మధ్య విభేధాలు మరింత ముదిరాయి. ఇక్కడ ఒక ఆసక్తికర అంశం గురించి చూడాలి. అనేక రంగాల్లో ముందున్న అమెరికా తన దగ్గర ఎంత ప్రమాదకర అస్త్రం ఉందో ప్రపంచాన్ని బెదిరించేందుకు అవసరం లేకున్నా జపాన్‌పై అణుబాంబు వేసింది. దాన్ని సమర్ధించుకొనేందుకు తమ పెరల్ హార్బర్ మీద దాడి జరిపిందనే కట్టుకథను ప్రచారం చేసింది. నిజానికి ఆ బాంబును చూపి సోవియట్ మీద పైచేయి తమదే అని ప్రదర్శించుకొనే ఎత్తుగడ కూడా ఉంది. 2001లో దక్షిణ చైనా సముద్రం మీద నిఘా కోసం వచ్చిన అమెరికా విమానాన్ని చైనా విమానాలు వెంటాడి, తమ స్థావరంలో దిగేట్లు చేశాయి. చైనా సత్తాను తక్కువ అంచనా వేసిన ఆ విమాన సిబ్బంది, దాన్ని నడిపించిన విభాగానికి ఆ ఉదంతం పెద్ద ఎదురుదెబ్బ. మనం చైనా గుట్టు తెలుసుకోవటం సంగతి అటుంచి విమానాన్ని దారి మళ్లించకుండా, పేల్చివేయకుండా వారి స్థావరానికి పంపి తమ ఆధునిక నిఘా సాంకేతిక పరిజ్ఞానాన్ని చైనాకు సమర్పించుకున్నామని అమెరికన్లు లోలోపల కుమిలిపోయారు. ఏ దేశ గగన తలంలోనైనా అనుమతి లేకుండా ఇతర దేశాల విమానాలు ఎగరటం, అవీ నిఘా తరహా విమానాలైతే సదరు దేశాలపై దాడితో సమానమే. అయితే కంటికి కనిపించని వస్తువును కూడా పసిగట్టగల పరిజ్ఞానం అమెరికా వద్ద ఉందన్న సంగతి తెలిసి కూడా మూడు బస్సులంత పరిమాణం గల బెలూన్ను...అనుమతి లేకుండా అమెరికా గగనతలం మీద నిఘా కోసం చైనా పంపిందని ఎవరైనా అంటే చేసేదేమీ లేదు.సూది కోసం సోదికి పోతే పాత గుట్టులన్నీ బయటపడినట్లుగా బెలూన్ ఉదంతం మీద అమెరికా చేసిన రచ్చ ఒక విధంగా దానికే ఎదురుతన్నింది. డోనాల్డ్ ట్రంప్ హయాంలో కూడా అమెరికా గగన తలం మీద చైనా బెలూన్లు కనిపించినా కూల్చివేత వంటి పనులకు పాల్పడలేదని వెల్లడైంది. అప్పుడెందుకు ఉపేక్షించారు, ఇప్పుడెందుకు రచ్చ చేసి కూల్చివేశారు అంటే అంతర్గత రాజకీయాల ప్రభావంతో పాటు చైనాతో వైరాన్ని కొనసాగించేందుకు ఒక సాకుగా దీన్ని తీసుకున్నట్లుగా కనిపిస్తోంది. చైనా పంపిన బెలూన్ దారి తప్పి వచ్చింది కాదని, వారి నియంత్రణ మేరకు అమెరికా మీద తిరిగిందని అంటున్నారు. అదేగనుక నిజమైతే, దానిలో నిఘా పరికరాలే ఉండి ఉంటే అమెరికాలో రచ్చ మొదలు కాగానే చైనా వారే దాన్ని పేల్చి ఆధారాలు దొరకకుండా చేసి ఉండేవారు కదా? లేదూ నిజంగానే చైనా నిఘా పరికరాలను అమర్చిందని అనుకున్నా అలాంటి పని చేస్తున్నది చైనా ఒక్కటే కాదు కదా. అమెరికా సిఐఏ వద్ద కాంట్రాక్టరుగా పని చేసి దాని గుప్త పత్రాలను భారీ సంఖ్యలో ఎడ్వర్డ్ స్నోడెన్ వెల్లడి చేసిన వివరాల ప్రకారం నాసా ఇతర సంస్థలు నిరంతం చైనా మీద నిఘా పెడుతున్నాయి. చైనా టెలికమ్యూనికేషన్స్ సంస్థ హువాయిలో అమెరికా చొరబడి చైనా నేతలు, సైనికుల కదలికలు, అణ్వస్త్రాల సమాచారాన్ని తెలుసుకున్నదని స్నోడెన్ పత్రాల్లో ఉన్నది. అందువలన ప్రతి దేశం నిరంతరం తనను కాపాడుకోవటంతో పాటు ఎదుటి వారి బలం, బలహీనతలను పసిగట్టేందుకు నిరంతరం చూస్తూనే ఉంటాయి.

# ఆహార భద్రతకు ముప్పు..!



మొన్నటి మన్మోహన్–చిదంబరం నుండి నేటి మోడీ–సీతారామన్ వరకూ తమ సంస్కరణలన్నీ భారతదేశాన్ని ఉద్ధరించేందుకేనని చెప్పడం చూశాం. దేశంలో సింహభాగంగా ఉన్న వ్యవసాయ ఆధారిత ప్రణాళికలన్నిటి పైనా కేంద్రీకరించామని చెప్పుకొస్తున్నారు. మానవీకరణ అనే పూతతో నడిచే మొన్నటి అభివృద్ధి "ఆత్మ నిర్భరత", "అమృత్ కాల్" కవచాలు తొడిగిన నేటి 'ముందడుగు' రైతుల బాగు కోసమేనన్నారు పాలకులు. మరో అడుగు ముందుకేసి 2023 నాటికి రైతుల ఆదాయాన్ని ద్విగుణీకృతం చేస్తామన్నారు. పాలనా రంగ పైలెట్ చైనాను మించిపోయే ఆర్థిక స్థాయి సాధించబోతున్నట్లు పదే పదే ప్రకటిస్తున్నారు. బుకాయింపు ఏ స్థాయికి వెళ్లిందంటే..."శ్రీ అన్న" పథకం ద్వారా భారత దేశాన్ని చిరుధాన్యాల నిలయంగా (మిల్లెట్ గ్రెయిన్ హబ్) గుర్తింపు తేబోతున్నట్లు పలికారు. తాము ప్రవేశపెట్టే డిజిటల్ సాంకేతికాల నేపథ్యంలో వ్యవసాయ ఉత్పత్తులు పెరగడమేగాదు, డిజిటల్ ప్లాట్‌ఫారమ్స్ స్టార్టప్ సంపదలు సమకూర్చబోతున్నా మన్నారు. దాని కోసం ప్రస్తుత బడ్జెట్‌లో 20 లక్షల కోట్ల రూపాయలను కేటాయిస్తున్నారట. పరపతి సౌకర్యాన్ని పెంచారట. ముఖ్యంగా పశు పోషణ డెయిరీలు, జల జంతువుల ఉత్పత్తిదారులకు వీటిని కేటాయిస్తారట. దాన్నే వారు "వ్యవసాయ వేగవంత అభివృద్ధి నిధి"గా ప్రముఖంగా పేర్కొన్నారు. సమాంతరంగా కోటి మంది రైతులను ప్రకృతి వ్యవసాయం/ సేంద్రియ పంటల సాగులోకి దించబోతున్నారట. దానికి తగిన జీవ సంబంధ లేక సేంద్రియ వనరుల ఉత్పాదకాల కేంద్రాలను నెలకొల్పుతారట. దేశీయంగా రూపొందించబోతున్న బడ్జెట్ రాబోయే 25 సంవత్సరాల ప్రగతికి నాందిగా ఉంటుందట. తమ వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటైన మార్కెట్ ధర కల్పించాలని చలిలో, వానలో, ఎండలో వీధుల్లో నిలబడి రైతులు పోరాడారు. పని లేకపోవడంతో రైతు కూలీలు వలసబాట పట్టారు. ఆహార భద్రతా చట్టం నీరుగారిపోయిందని ఆకలి చావులు సూచిస్తున్నాయి. పౌష్టికాహారం అందని కుటుంబాలు, బరువు తక్కువ పిల్లలు, రక్తహీనతకు గురవుతున్న మహిళలు దేశంలో ఎక్కువగా ఉన్నారని అంతర్జాతీయ సూచికలు బహిర్గతపరుస్తూనే ఉన్నాయి. అయినాసరే నిస్సిగ్గుగా అబద్ధాలతో, దొంగ అంకెలతో, ఆర్థిక సర్వేలు, బడ్జెట్లు నిర్వహిస్తూనే ఉన్నారు. ఆహార పంపిణీ వ్యవస్థను, ఉపాధి హామీ చట్టాలను నీరుగార్చే కేటాయింపులు, విశ్లేషణలు, మాటల గారడీ ప్రావీణ్యతను సూచిస్తూనే ఉన్నాయి. గద్దెనెక్కే ముందు చేసిన వాగ్దానాలకు, రైతు ఉద్యమాలకు భయపడి వ్యక్తపరిచిన క్షమాపణలకు విలువ లేకుండా చేసిన 'దేశభక్తులు' ఈ పాలకులు. వీరికి "ఆహార ఉత్పత్తిదారుల" సంక్షోభం, సామాన్య ప్రజల బతుకు పోరాటం అర్థమవుతుందని వాటి పరిష్కారానికి ప్రయత్నిస్తారని ఆశించడం అవివేకం.

**అవగాహనా వైరుధ్యం**

ఈ దేశంలోని పాలకులకేగాదు, విస్తరణ–పరిశోధనా రంగ నిపుణులకు, పారిశ్రామిక రంగ ప్రముఖులకు అసలు వ్యవసాయం వృత్తా? వ్యాపకమా లేక వ్యాపారమా? అనేది అర్థం కాలేదు. ఈ వైరుధ్యాన్ని పరిష్కరించలేక మన ప్రణాళికలన్నీ నడిచాయి. ఓడ నుండి నోటి కాడికి, పొలం నుండి పళ్లెం వరకూ పథకాలు నడపబడ్డాయి.

ఆసియా, ఆఫ్రికా, అమెరికా ఖండ వ్యవసాయ ఆధారిత దేశాల రైతులు రూపొందించుకున్న పంట విత్తనాలను విస్తరింపచేసిన శాస్త్రవేత్తలు, పారిశ్రామిక విప్లవ నేపథ్యంలో రూపొందించబడిన కృత్రిమ ఎరువులు, సస్య రక్షణ మందులు ఆధారంగా రూపొందిన పరిశ్రమాధిపతులు... భారత వ్యవసాయ స్వరూపాన్ని మార్చే ప్రయత్నాలను "హరిత విప్లవం" అనమని చెప్పారు. ఆ మలుపులే భారతదేశ వ్యవసాయ వృత్తిని వ్యాపారంగా మార్చిందనుకోవచ్చా? అయినా ఈ మలుపులో ఇమడ లేని ఆదివాసీలు, వెనుకబడిన ప్రాంత గ్రామీణ వృత్తిదారులు ఇంకా వ్యవసాయాన్ని వృత్తిగానే భావిస్తున్నారనేది వాస్తవం. 1950–60 వరకూ 70 శాతం గ్రామీణులను ఇముడ్చుకున్న వ్యవసాయ వృత్తి రూపాంతరం చెందిందని చెప్పుకోవచ్చు. ముఖ్యమైన అంశం ఈ వృత్తిని వదిలేసిన గ్రామీణులు అధికమవుతూ రావడం. ఫలితంగా 2000 సంవత్సరం నాటికి 55–60 శాతం మంది, 2020 నాటికి 45–50 శాతం మాత్రమే వ్యవసాయాన్ని తమ మూల వృత్తిగా భావించే స్థితి నెలకొన్నది. దానికి ముఖ్య కారణం మిగిలిన గ్రామీణ వృత్తుల్లానే వ్యవసాయం వ్యాపారానికి తగినట్లుగా పరిణితి చెందకపోవడం. అంటే ఉత్పత్తికీ వినియోగానికి మధ్య రూపొందిన మార్కెట్ వ్యవస్థ పాత్ర పెరుగుతూ రావడం. దానికితోడు వృత్తి పరంగా సుస్థిరత, భద్రత లోపించడం. అంతేగాక శారీరక శ్రమ నుండి దూరంగా జరిగే తాత్వికతతో రూపొందించిన "విద్యా రంగ" విస్తరణ. ఫలితంగా వ్యవసాయ వృత్తి పూర్తిగా వ్యాపార స్వరూపాన్ని సంతరించుకొన్నది. దానికి ప్రత్యక్ష నిదర్శనమే...కేవలం శ్రమ జీవితానికే నెట్టబడ్డ గ్రామీణ కుటుంబాల వారు కౌలు రైతులుగా మారడం. భూస్వంతదారులకు, శ్రమతోనే బతుకుతున్న గ్రామీణులకు మధ్య రూపొందిన ఘర్షణ పూరిత జీవన సరళి. ఈ వొరవడికి పరోక్షంగా పరిశోధనా రంగ నిపుణులు, విస్తరణ రంగ అధికారులు తోడ్పడ్డారు. కూలీలు (శ్రమజీవులు) అవసరంలేని సాంకేతికాలను రూపొందించడం, విస్తరించడం ముఖ్య కర్తవ్యంగా భావించారు. పంటల సాగుతో అనుబంధంగా నడిచే పశువుల, పక్షుల, ఇతర జీవుల పెంపకాన్ని విడివిడిగా నడిపే సాంకేతికాలను ప్రవేశపెట్టగలిగారు. ఈ స్థితి ప్రత్యక్షంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వంటి రాష్ట్రాల్లో కనపడుతున్నది. డెయిరీలు, పౌల్ట్రీలు, చేపల చెరువులు పంట సాగుదార్లకు నష్టకరంగా మారాయి. ఈ దశలోనే "వ్యవసాయ వ్యాపకం" అనేది రూపొందింది. దాన్ని ప్రకృతి వ్యవసాయం, సేంద్రియ వ్యవసాయం, మిద్దె పంటల సాగు, (ఆటవిక) వ్యవసాయ సాగుగా చెప్తున్నారు. ఇతర వృత్తుల ద్వారా భద్రతగల జీవితాలను నడపగలుగుతున్న మధ్య తరగతి పౌరులు, నగరాల్లో సొంత గృహ వసతి, మైదానాల వనరులుగల గృహిణులు ఈ భద్రతగల వ్యాపకంలోకి ప్రవేశించడాన్ని చూస్తున్నాం. అలాగే పెద్ద ఉద్యోగులుగా ముఖ్యంగా ఐ.టి రంగంలో ఇతర దేశాల్లో పనిచేసిన ప్రముఖులు కూడా ఈ వ్యాపంకంలో ప్రవేశించి ఈ వ్యాపకాన్ని విస్తరించడాన్ని చూస్తున్నాం. ఈ తరహా వ్యవసాయ వ్యాపకానికి ప్రేరణ అనేకమంది పర్యావరణ పరిరక్షణ ఉద్యమకారులు, ప్రఖ్యాత విశ్లేషకులు, ప్రపంచ స్థాయి ప్రకృతి వనరుల అధ్యయన సంస్థలు. సమాంతరంగా వివిధ నేపథ్యాల్లో రూపొందిన రసాయనేతర ఉపకరణాల ప్రాతను పెంచగల నిపుణుల తోడ్పాటు ఈ వ్యాపకాన్ని విస్తరింపచేస్తున్నది. రానురాను ఇది వ్యాపార రూపాన్ని సంతరించుకోవడాన్ని చూస్తున్నాం. సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్ వ్యవస్థ రూపొందింది. ఫలితంగా ఈ వ్యాపకాన్ని లాభకర వృత్తిగా మార్చుకున్న "రైతులు కాని రైతులు"ను చూస్తున్నాం. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కూడా దీన్నొక ఉద్యమంగా ప్రస్తుత సంక్షోభ పరిష్కార మార్గంగా రైతుల ముందుకు దీన్ని (ప్రకృతి పంట సేద్యం) తెస్తున్నారు. ఈ సంవత్సర కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ కేటాయింపులు కూడా దీన్నే సూచిస్తున్నాయి. అంటే ఈ "వ్యాపక వ్యవసాయాన్ని" సన్న, చిన్నకారు రైతు, కూలీలకు 'వృత్తి' కల్పించిన కౌలు వ్యవసాయంలోకి ప్రవేశపెట్టే ప్రయత్నంలో ఉన్నారు. పెట్టుబడి, పంట భద్రత, ప్రత్యామ్నాయ వనరులు, మార్కెట్ సౌకర్యాలకు దూరంగా నెట్టివేయబడిన ఈ రైతులు... ఈ వ్యాపకం లాంటి వ్యాపారంలో నిలబడగలరా? వినియోగదారుణ్ణి రక్షించడానికి భూమి వంటి వనరులను పొదుపు చేయడానికి, ఈ రైతులు ప్రకృతి వ్యవసాయాన్ని నడపగలరా? నమ్ముకోగలరా?గతంలో ఒక గ్రోత్ ఇంజిన్ల కలల వ్యాపారి బియ్యాన్ని, చేపలను, రొయ్యలను ఎగుమతి చేసి రాష్ట్రాన్ని ప్రగతి పథకంలో పెట్టబోయాడు. ఇప్పుడు వీళ్లు విష అవశేషాల్లేని ఆహారాన్ని ఎగుమతి చేసి దేశాన్ని ఉద్ధరించబోతున్నారు. వీళ్లే సమాంతరంగా జన్యు మార్పు సాంకేతికాల ద్వారా రూపొందించిన ఆవాలకు, డ్రోన్ సాంకేతికాల ద్వారా నడిచే ఘాటు రసాయన మందులకు అనుమతులు ఇస్తూనే ఉన్నారు. అందుకే వ్యవసాయ సంక్షోభాన్ని పరిష్కరించడం ఈ పాలకుల వల్ల కాదు. వీరి బడ్జెట్లు, ప్రణాళికలు ఆహార ఉత్పత్తిదారుణ్ణి భక్షించడానికే. ఉపాధి హామీ, ఆహార భద్రతా హక్కు చట్టాలను అటకెక్కించడమే వీరి లక్ష్యం. ఇలాంటి పాలకులను మార్చడమే మన తక్షణ కర్తవ్యం.

# అలుపెరగని అరసం!

క్రియాశీలంగా పురోగమిస్తున్న నిరంతర సజీవ చైతన్య స్రవంతి అభ్యుదయ సాహిత్యోద్యమం. దీని నిర్మాణ రూపం అభ్యుదయ రచయితల సంఘం (అరసం). జాతీయ స్థాయిలో సంస్థ ఏర్పడి 87 సంవత్సరాలు కావస్తున్నది. తెలుగునాట తెనాలిలో తాపీ ధర్మారావు అధ్యక్షతన 1943 ఫిబ్రవరి 13, 14 తేదీల్లో ఈ సంస్థ ప్రథమ మహాసభలను జరుపుకున్నది. ఇంత సుదీర్ఘచరిత్ర కలిగిన సాహిత్య సంస్థలు అరుదు. మొదటి మహాసభలో ఆమోదించిన 'అరసం' ప్రణాళిక ఇలా ప్రకటించుకున్నది: 'భారతీయ నాగరికతలోని ఉత్తమ సంప్రదాయాలకు వారసులమని నొక్కి చెబుతూ మన దేశంలోని అభివృద్ధి నిరోధకత్వాన్ని అన్ని విధాలా విమర్శిస్తాము. మన దేశం ఒక నూతన జీవితాన్ని లక్ష్యంగా పెట్టుకుని పాటుపడుతూ ఉంది. అందుకు తోడ్పడే ప్రతి విషయాన్ని వెలిబుచ్చడం ద్వారానూ నూతన రచనల ద్వారానూ ప్రోత్సహిస్తాము. ఇందుకు వలసిన దేశీయ, విదేశీయ విజ్ఞాన సంపదను వినియోగించుకుంటాము. మన భారతీయ సారస్వతం– ఆకలి, దారిద్ర్యం, రాజకీయ బానిసత్వం, సాంఘికంగా వెనుకబడడం మొదలైన జీవిత ప్రధాన సమస్యల్ని చర్చించాలి– అని విశ్వసిస్తున్నాము' అనడంతో పాటు 'అభివృద్ధికర సాహిత్యాన్ని ప్రచురించడం, అభివృద్ధి నిరోధక సంస్కృతిని ప్రతిఘటించడం, నూతన సమాజాభివృద్ధికి పాటుబడటం, ఆలోచనా స్వాతంత్ర్యం, అభిప్రాయ స్వాతంత్ర్యాల స్వేచ్ఛా ప్రచార హక్కులను పరిరక్షించడానికి పోరాడటం' అరసం ఆశయాలుగా పేర్కొన్నది. 'చరిత్ర నిర్మాతలు ప్రజలు. చరిత్ర అంటే కేవలం చారిత్రక ఘటనల ఉటంకింపు మాత్రమే కాదు. ఆ ఘటనల మధ్య ఉండే కార్యకారణ సంబంధాల వివరణ, విశ్లేషణ. చరిత్ర అంటే వ్యక్తుల చరిత్ర కాదు. సామాజిక వర్గాల, శ్రేణుల స్వభావం, ప్రవర్తన, ఆర్థిక రాజకీయ వ్యవస్థల నిర్మాణం మొదలైన అంశాల సమన్వయం, ఒక సామాజిక ప్రక్రియ. మానవజాతి చరిత్రంతా వర్గపోరాటాల చరిత్రే అన్నది మార్క్సిజం కల్పించిన అవగాహన. సామాజిక న్యాయం తక్షణ లక్ష్యం. సమసమాజ నిర్మాణం అంతిమ లక్ష్యం. మానవుడే మన సాహిత్యానికి మకుటధారి. సమాజాన్నీ, సామాజిక వైరుధ్యాలనూ వైవిధ్యాలను ప్రతిబింబించడం, సామాజిక మార్పు కోసం పోరాడే శక్తులను బలపరచడం మనసాహిత్య విధానం' అని అరసం ప్రకటించింది.అటు జాతీయ స్థాయిలోనూ, ఇటు తెలుగు ప్రాంతా ల్లోనూ గత ఎనిమిది దశాబ్దాలుగా తలెత్తిన సకల సామాజిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక ఉద్యమాలను అభ్యుదయ రచయితలు తమ రచనల ద్వారా ప్రతిబింబింపజేశారు. అంతటితో ఆగకుండా ఉద్యమాలలో ప్రత్యక్షంగా పాల్గొన్నారు, ప్రభావితులయ్యారు. తమ సాహిత్యప్రక్రియల ద్వారా, కళారూపాల ద్వారా ఉద్యమాలను ఉధృతలూపారు. అభ్యుదయ రచయితల సంఘం, ప్రజానాట్యమండలి, విశాలాంధ్ర ప్రచురణాలయం, నవచేతన ప్రచురణాలయం సమన్వయంతో పని చేస్తున్నాయి. మట్టి మనుషుల నుండి మహాకవులను సృష్టించుకుంటున్నాయి. సామాన్య మానవులను మాన్యులైన రచయితలుగానూ, కళాకారులుగానూ రూపొందించుకుంటున్నాయి. కవిత్వం, కథ, నవల, నాటకం, విమర్శ మొదలైన సాహిత్య ప్రక్రియలనూబీ పాట, బుర్రకథ, హరికథ, ఒగ్గుకథ, యక్షగానం వంటి ప్రజాకళారూపాలనూ అభ్యుదయ రచయితలు సుసంపన్నం చేస్తున్నారు. సాహిత్యాన్నీ, కళలనూ సామాజిక చైతన్యానికి సాధనాలుగా మలుస్తున్నారు.భారత జాతీయోద్యమ కాలంలో 'మా కొద్దీ తెల్లదొరతనం' అని నినదించారు. ప్రామాణికమైన నవలలు, నాటకాలు, కథలు, గేయాలు రచించారు. రెండవ ప్రపంచ యుద్ధ కాలంలో ఫాసిస్టు వ్యతిరేక సాహిత్యాన్ని సృష్టించారు. ప్రపంచశాంతిని ఆకాంక్షించారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటకాలంలో పాటలై ప్రవహించారు. విలక్షణమైన కథలను, విశిష్టమైన నవలలను, ప్రభావవంతమైన నాటకాలనూ, బుర్రకథలనూ వెలువరించారు. అగ్నిధారలు కురిపించారు. రుద్రవీణను పలికించారు. అరణ్య, అజ్ఞాతవాసాలు గడిపారు. కఠిన కారాగార శిక్షలు అనుభవించారు. కొందరు అమరవీరులయ్యారు. విశాలాంధ్రలో ప్రజారాజ్యం కోసం ప్రచారం చేశారు. చెయ్యెత్తి జైకొట్టారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తెలంగాణ, కోస్తాంధ్ర, ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాల అభ్యుదయ రచయితలు ఆయా ప్రాంతాల సామాజిక సమస్యలను, ప్రజా ఉద్యమాలను, జీవితాలను, మానసిక సంక్షోభాలను, మానవ సంబంధాలను తమ రచనల ద్వారా అద్భుతంగా చిత్రిస్తున్నారు. గత మూడు దశాబ్దాలుగా రచయితలను కలవరపెడుతున్నవి – సరళీకరణ, ప్రైవేటీకరణ, ప్రపంచీకరణ. వీటి దుష్ప్రభావాలను ఎండగడుతూ ఎంతో సాహిత్యం వెలువడింది. 'గ్లోబలైజేషన్ కథలు', 'ప్రపంచీకరణ ప్రతిధ్వని', 'గ్లోబల్ ఖడ్గం' మొదలైన సంకలనాలు, అనేక కవితా, కథాసంపుటులు వెలువడ్డాయి, వెలువడుతూనే ఉన్నాయి. అభివృద్ధి పేరిట జరుగుతున్న విధ్వంసాన్ని, వలసల బాట పడుతున్న గ్రామాల దుస్థితిని, విచ్ఛిన్నమైపోతున్న మానవ సంబంధాలను, పతనమౌతున్న మానవ విలువలను, పెరిగిపోతున్న వస్తు వ్యామోహ సంస్కృతిని అభ్యుదయ సాహిత్యం సవిమర్శక వాస్తవికతా దృష్టితో చిత్రిస్తున్నది. మతోన్మాద ఫాసిజం ప్రమాదాన్నీ, సామ్రాజ్యవాద ప్రపంచీకరణ దుష్పరిణామాలనూ వివిధ ప్రక్రియల ద్వారా వివరిస్తూ, విశ్లేషిస్తూ ప్రజలను చైతన్య పరచవలసిందిగా 'అరసం' రచయితలకు పిలుపు నిస్తున్నది.

## సర్వేలతో కాంగ్రెస్ మోదం.. కమలం ఖేదం

బెంగళూరు, ఫిబ్రవరి 10, :2024 లోక్‌సభ ఎన్నికలకు సమయం దగ్గర పడుతున్న కొద్దీ సర్వేల సందడి మొదలైంది. ఏ రాష్ట్రంలో ఏ పార్టీ గెలుస్తుంది..? ఎవరికి ఎన్ని ఓట్లు వస్తాయని జోస్యం చెబుతున్నాయి. ఇప్పుడు కర్ణాటక రాజకీయాల పైనా సి ఓటర్ ఇండియా టుడే సర్వే చేపట్టింది. "మూడ్ ఆఫ్ ది నేషన్" పేరుతో చేసిన ఈ సర్వేలో కర్ణాటక ఎన్నికల్లో కాంగ్రెస్ బలం పుంజుకుని విజయం సాధిస్తుందని తేలింది. ఇప్పటికిప్పుడు ఎన్నికలు నిర్వహించినా కాంగ్రెస్ గెలుస్తుందని స్పష్టం చేసింది ఈ సర్వే. దాదాపు 60% లోక్‌సభ సీట్లను కాంగ్రెస్ కైవసం చేసుకుంటుందని వెల్లడించింది. 2019తో పోల్చి చూస్తే కర్ణాటకలో కాంగ్రెస్ బలం పెరిగిందని చెప్పిన ఈ సర్వే...అప్పటికంటే కనీసం 8 రెట్లు ఎక్కువ స్థానాలు సంపాదించుకుంటుందని తెలిపింది. 17లోక్‌సభ స్థానాల్లోని ఓటర్లను ప్రశ్నించగా....ఎక్కువ మంది కాంగ్రెస్‌కు మొగ్గు చూపినట్టు సీఓటర్ సర్వే వెల్లడించింది. 2019లో కాంగ్రెస్ కేవలం రెండు ఎంపీ సీట్లు మాత్రమే దక్కించుకుంది. బీజేపీ 25 స్థానాల్లో విజయం సాధించింది. అయితే..ఈ సర్వే ప్రకారం చూస్తే మునుపటి కన్నా కాంగ్రెస్ ఎక్కువ సీట్లలోనే విజయం సాధించే అవకాశాలు కనిపిస్తున్నాయి. మొత్తం 28 లోక్‌సభ స్థానాల్లో 17 కాంగ్రెస్‌కు అనుకూలంగా ఉన్నట్టు సర్వేలో తేలింది. గతేడాది ఆగస్టులోనూ సీఓటర్ సర్వే చేయగా...యూపీఏకి 13 స్థానాలు దక్కుతాయని తేలింది. ఇప్పుడా సంఖ్య 17కి పెరిగింది. కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి బీఎస్ యడియూరప్ప ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మరోసారి బీజేపీయే అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ విజయాన్ని ఎవరూ అడ్డుకోలేరని అన్నారు. బెంగళూరులో స్పెషల్ ఎగ్జిక్యూటివ్ మీటింగ్‌లో మాట్లాడిన యడియూరప్ప...ఎన్నికల్లో బీజేపీకి 130-140 సీట్లు వస్తే తప్పకుండా మళ్లీ అధికారంలోకి వస్తుందని చెప్పారు. ఇప్పటికే కాంగ్రెస్‌లో ఎన్నికల టెన్షన్ మొదలైందని అని సెటైర్లు వేశారు. కర్ణాటక ఎన్నికల ఇన్‌ఛార్జ్‌గా కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రదాన్‌ను నియమించడంపైనా స్పందించారు యడియూరప్ప. ఈ నిర్ణయంతో బీజేపీకి కలిసొస్తుందని స్పష్టం చేశారు. కో ఇంఛార్జ్‌గా తమిళనాడు బీజేపీ అధ్యక్షుడు కె అన్నమలైను నియమించింది అధిష్ఠానం. అన్నమలైపై చాలా కాన్ఫిడెంట్‌గా ఉన్నారు సీనియర్ నేతలు. ఈ ఇద్దరి నేతృత్వంలో కర్ణాటక ఎన్నికల్లో బీజేపీ తప్పకుండా విజయం సాధిస్తుందని బలంగా నమ్ముతున్నారు. ఈ ఏడాది మే నెలలో కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. త్వరలోనే ఎన్నికల సంఘం దీనిపై పూర్తి వివరాలు ప్రకటించనుంది. 2018 మేలో జరిగిన ఎన్నికల్లో జనతాదళ్ సెక్యులర్ (ఏఆూ),కాంగ్రెస్ భారీ మెజార్టీతో గెలిచాయి. జేడీఎస్ లీడర్ కుమారస్వామి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. అయితే..2019లో ఈ సంకీర్ణ ప్రభుత్వం కుప్ప కూలింది. బీజేపీ అధికారంలోకి వచ్చింది. యడియూరప్ప ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకున్నారు. తరవాత కొన్ని కారణాల వల్ల ఆయన ఆ పదవి నుంచి తప్పుకోగా...బసవరాజ్ బొమ్మై సీఎం అయ్యారు.

## పత్తి రైతుల సమస్యలు పరిష్కరించాలి

మంచిర్యాల కలెక్టరేట్, ఫిబ్రవరి 10 : జిల్లాలోని పత్తి రైతుల సమస్యలను పరిష్కరించి, క్వింటాల్ పత్తికి రూ. 12 వేలు మద్దతు ధర చెల్లించాలని రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి శోభన్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సంకె రవి, సాగర్, అజ్మీర లాల్‌కుమార్‌లు పేర్కొన్నారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయం నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించి కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం అందించారు. వారు మట్లాడుతూ రాష్ట్రంలో వారం రోజులుగా మార్కెట్‌లో పత్తి క్వింటాల్‌కు రూ.7 వేలకు రైతుల నుంచి దళారులు కొనుగోలు చేస్తున్నారన్నారు. స్వామినాథన్ కమిటీ సిఫార్సుల ప్రకారం రైతులు పెట్టిన పెట్టుబడికి 50 శాతం కలిపి కనీస మద్దతు ధరలను నిర్ణయించాలన్నారు. రాష్ట్రంలో వ్యాపారులు ఏకమై పత్తి ధరను తగ్గించారని, నాణ్యత ప్రమాణాల పేరు చెప్పి రైతులను మోసం చేస్తున్నారన్నారు. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. ఇదే విధంగా కొనసాగితే రైతులు ఆత్మహత్యలకు పాల్పడే అవకాశం ఉందన్నారు. రైతులను ఆదుకోకపోతే ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. రైతు సంఘం జిల్లా నాయకులు ఎర్మ పున్నం, అబ్దుల్లా, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి దుంపల రంజిత్‌కుమార్, ప్రధాన కార్యదర్శి ప్రకాష్, నాయకులు శ్రీను, రాజారాం, జయరాజ్, రాజు, చందు, ప్రేం కుమార్, తిరుపతి, మల్లయ్య, శరత్, రవి, పాల్గొన్నారు.

# నిరుద్యోగానికి ఫుల్ స్టాప్ ఎప్పుడు..?

దేశంలో ఇప్పుడున్న పెద్ద సమస్య నిరుద్యోగమే. ప్రభుత్వ తీరుపై నిరుద్యోగులు చాలా అసంతృప్తితో ఉన్నారు. ఎన్నికల సమయంలో నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి ఇప్పటి వరకు ఇవ్వలేదు. ఉప ఎన్నికల మీద ఉన్న దృష్టి.. పాలకులకు నిరుద్యోగుల బాధల మీద లేదు. నిజంగా ప్రభుత్వాలు చెప్తున్న సంఖ్యలో ఇండస్ట్రీలు వస్తే రాష్ట్రంలో నిరుద్యోగం ఉండొద్దు కదా. కానీ ఎందుకు పెరుగుతోంది. దేశంలో 'గిగ్' వర్క్ ఫోర్స్ పెరుగుతూ వస్తోంది. గడచిన 45 ఏండ్లలో దేశంలో ఎన్నడూ లేనంత నిరుద్యోగం దేశంలో పెరిగింది. కొన్నేళ్లుగా ఎన్నికల్లో గెలవడానికి, అధికారం పొందడానికి రాజకీయ పార్టీలు నిరుద్యోగులకు ఇస్తున్న హామీలలో 10 శాతం కూడా అమలుకు నోచుకోవడం లేదు. 2014లో తొలిసారి, 2019లో రెండోసారి కూడా కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ తమ పార్టీకి 35 శాతం ఓటర్లుగా ఉన్న నిరుద్యోగులకు ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాల హామీ ఇచ్చింది. ఈ లెక్కన గత ఎనిమిది ఏండ్లలో 16




కోట్ల ఉద్యోగాలు ఇవ్వాలి. కానీ ఈ ఎనిమిది ఏండ్లలో కనీసం ప్రభుత్వ శాఖల్లో భర్తీ చేయలేదు. భర్తీ చేసిన దగ్గర కూడా అవినీతి, ఆశ్రిత పక్షపాత ఆరోపణలు వచ్చాయి. అమెరికాలో చేసే పనిలో అధిక స్వతంత్రం కల్పించే పనిగా గిగ్ ఎకానమీ మనదేశంలో ఉనికిలోకి వచ్చింది.కొన్ని సంవత్సరాలుగా ఇండియాలో జీవన వ్యయం, ధరల పెరుగుదల భారీగా పెరిగింది. అందుకే స్వల్పకాలిక ఒప్పందంతో పనికి కుదరడం షరా మామూలు అయింది. అందుకే గిగ్ ఎకానమీ ప్రాచుర్యంలోకి వచ్చింది. ఈ గిగ్ ఫోర్స్‌లో ఫలాన పనికి గుత్తగా ఇంత మొత్తం అని మాట్లాడుకునే వీలుంది. ఇదీ ఓ ప్రాజెక్టు. దీనికి వచ్చే ఆదాయాన్ని గిగ్ ఎకానమీ అంటారు. ఈ గిగ్ వర్కర్లలో స్వయం ఉపాధి కార్మికులు, ఫ్రీలాన్సర్, పార్ట్ టైం ఉద్యోగులు కూడా ఇందులోకి వస్తారు. గిగ్ వర్కర్లకు నిర్ణిత పనికి నిర్ణీత జీతం ఇస్తే సరిపోతది. గిగ్ అంటే (గ్రోయింగ్ ఇన్ గ్రేస్, గెట్టింగ్ ఇన్ గేర్). దేశంలో 2021 నాటికే 77 లక్షల గిగ్ వర్క్ ఫోర్స్ ఉంది. ఇది 2030 నాటికి 2.35 కోట్లకు పెరిగే పరిస్థితి ఉందని అంచనా. దేశంలో ఇప్పటికే మహిళా కార్మికుల భాగస్వామ్యం తగ్గింది. ఇది పురుషులకు సమానంగా ఉంటే మంచిది కానీ పరిస్థితి అలా లేదు. దేశంలోని ప్రజలు సంతోషంగా ఉండాలంటే పెయిడ్ లీవ్‌లు దొరికే జాబ్స్ రావాలి. దేశంలో టాక్స్ వసూళ్లు పెరిగాయి. ఏక కాలంలో పబ్లిక్ ఫైనాన్స్ బాగుపడటం లేదు. అది బాగుపడాలి. రెగ్యులర్ ఎంప్లాయిమెంట్ రావాలి. అప్పుడే సేవింగ్స్ పెరిగి కుటుంబ అవసరాలు తీరుతాయి. ఇవన్నీ జరగాలంటే దేశంలో కాంట్రాక్టు ఉద్యోగాలు బంద్ చేయాలి. సైన్యంలో ఇటీవల జరిపిన అగ్నివీర్ నియామకాలు ఒక షార్ట్ టర్మ్ ఎంప్లాయిమెంట్. ఇలాంటి షార్ట్ టర్మ్ ఎంప్లాయిమెంట్‌లు హౌస్ హోల్డ్ ఎకనామీకి ఏమాత్రం మంచిది కానే కాదు. నిజానికి దేశంలో 2009-10 తర్వాత ఇన్వెస్ట్మెంట్ తగ్గింది. ఇన్వెస్ట్మెంట్ రేట్ 2016-17 నుంచి భారీగా పడిపోయింది. ఉత్పత్తులు తగ్గి, దిగుమతులు పెరిగి, ఎగుమతులు పడిపోయి మన దేశం 10 లక్షల కోట్లకు పైగా నష్టపోయింది. సీఎంఐఈ ప్రకారం జమ్మూ-కాశ్మీర్, హర్యానా, రాజస్థాన్‌లలో ఇన్వెస్ట్మెంట్ భారీగా తగ్గి నిరుద్యోగం భారీగా పెరిగింది. ఇందులో హర్యానా నంబర్ వన్ స్థానంలో ఉంది. హైదరాబాద్?లోని ఒక ప్రముఖ కార్ల కంపెనీ షోరూంలో మూడు సేల్స్? ఎగ్జిక్యూటివ్? పోస్టుల కోసం దాదాపు వెయ్యి మంది పోటీ పడ్డారు. దీన్ని బట్టి రాష్ట్రంలో నిరుద్యోగం ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. ప్రైవేట్? సెక్టార్?లో ఏ చిన్న నోటిఫికేషన్? వచ్చినా పోటీ భారీగా ఉంటున్నది. ప్రొఫెషనల్? కోర్సులు చదివినప్పటికీ.. తక్కువ జీతమైనా, ఏ ఉద్యోగమైనా సరే వస్తే చాలు అని నిరుద్యోగులు భావిస్తున్నారు. ప్రభుత్వం చెప్పిన బడా కంపెనీలు వచ్చి.. లక్షల ఉద్యోగాలు వచ్చి ఉంటే తామెందుకు ఖాళీగా ఉన్నామని వారు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగాలకు పోటీ పడినట్లు.. ప్రైవేట్?లోనూ ఎందుకు ఆ స్థాయిలో పోటీ ఉంటుందని అంటున్నారు. మరోవైపు ప్రైవేట్ రంగంలోనూ అవకాశాలు ఉండటం లేదు. తీవ్ర పోటీలో ఏదో ఒక ఉద్యోగం వచ్చినా జీతం రూ.10 వేలు, 15 వేలు మించడం లేదు. హైదరాబాద్ చుట్టూ వేలాది ఇండస్ట్రీలు వచ్చాయని చెప్పడమే తప్ప అది ఎంతవరకు కరెక్ట్? అని తెలియడం లేదు. ఉన్న కొన్ని ఉద్యోగాల్లోనూ ఇక్కడి యువతకు అవకాశాలు దక్కడం లేదు. బయటి రాష్ట్రాలవాళ్లనే ఎక్కువగా తీసుకుంటున్నారు.

# పక్కా ప్లాన్ తో పీఎఫ్ ఐ

ముంబై, ఫిబ్రవరి 10, :మహారాష్ట్రలోని యాంటీ టెర్రరిజం స్క్వాడ్ పాపులర్ ఫ్రంట్ ఇండియా కి చెందిన 5గురు నిందితులను గతేడాది సెప్టెంబర్‌లో అరెస్ట్ చేసింది. కేంద్రం ఆ సంస్థపై నిషేధం కూడా విధించింది. అయితే..ఇప్పుడు ఈ కేసుకి సంబంధించి సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఏటీఎస్ ఈ ఐదుగురిపై ఓ చార్జ్‌షీట్ తయారు చేసింది. ఇందులో అత్యంత సంచలనంగా మారిన విషయం ఒకటుంది. 2047 నాటికి ఇండియాను ఇస్లామిక్ కంట్రీగా మార్చాలని పీఎఫ్ఐ ప్లాన్ చేసినట్టు అందులో ప్రస్తావించారు. నిందితుల్లో ఒకరైన మజర్ మన్సూర్ ఖాన్‌ను విచారించగా ఈ విషయం వెలుగులోకి వచ్చింది. 2047 నాటికల్లా భారత్‌ను ముస్లిం దేశంగా మార్చేందుకు ఎలా ప్లాన్ చేయాలో మొత్తం రూట్ మ్యాప్‌ను సిద్ధం చేసుకున్నట్టు చెప్పారు.



మొత్తం 7 పేజీలున్న ఈ పీడీఎఫ్‌లో మరెన్నో సంచలన విషయాలున్నాయి. భారత్‌లో 70% మంది ముస్లింలే ఉన్నారంటూ విచారణలో నిందితులు చెప్పారు. 2047 నాటికి 100% మంది ముస్లింలే ఉంటారని...అప్పుడు ఇండియాను కూడా ఇస్లామిక్ దేశంగా ప్రకటించొచ్చని వాళ్లు వివరించినట్టు ఛార్జ్‌షీట్‌లో ప్రస్తావించారు.

విచారణలో ఏం చెప్పారంటే..?

1. ముస్లింల సంక్షేమం కోసం ఆలోచించే వాళ్లంతా పిఎఫ్ఐతో కలిసి పని చేయాలి. ముస్లింలకు భారత్‌లో ఎంత అన్యాయం జరుగుతోందో వివరించాలి. అవసరమైనప్పుడల్లా కత్తులు, రాడ్‌లతో దాడులు చేసేందుకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని ప్లాన్ చేశారు.

2. హింసాత్మక ఘటనలతో అందరినీ భయభ్రాంతులకు గురి చేయాలి. క్రమంగా పిఎఫ్ఐ బలాన్ని పెంచాలి. కఠినమైన శిక్షణ అందించాలి. ఖీూా సహా మరి కొన్ని హిందూ సంస్థల మధ్య చిచ్చు పెట్టాలి.

3.ఎన్‌సీ, ఎన్‌టీల మద్దతు కూడగట్టుకునేందుకు ముస్లిం అభ్యర్థులు ఎన్నికల్లో పోటీ చేసి విజయం సాధించాలి. ఆ గెలిచిన అభ్యర్థులు పిఎఫ్ఐని బలోపేతం చేసేందుకు సహకరించాలి. ఈ వెనకబడిన వర్గాల కోసం ముస్లింలందరూ కలిసి ప్రత్యేకంగా ఓ సంఘాన్ని ఏర్పాటు చేసి అండగా నిలబడాలి.

4.ముస్లిం సంస్థలన్నీ ఒకే గొడుగు కిందకు రావాలి. ఈ సంస్థలకు విధేయంగా ఉన్న వారికే ఉన్నత పదవులు ఇవ్వాలి.

భారత్‌లో పాపులర్? ఫ్రంట్ ఆఫ్?? ఇండియా సంస్థపై కేంద్ర ప్రభుత్వం నిషేధం విధించింది. పీఎఫ్ఐ సహా దాని అనుబంధ సంస్థలను ఐదేళ్ల పాటు బ్యాన్ చేస్తూ ఉత్తర్వులు విడుదల చేసింది. ఆ ఉత్తర్వులు తక్షణం అమల్లోకి వస్తాయని స్పష్టం చేసింది. పీఎఫ్ఐ చట్ట వ్యతిరేక కార్యకలాపాలు జరుగుతున్నందుకే ఆ సంస్థపై ఈ నిషేధం విధిస్తున్నట్లుగా ఉత్తర్వుల్లో కారణంగా పేర్కొన్నారు. గత కొద్ది రోజుల నుంచి జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ), ఎన్ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) పీఎఫ్ఐ సంస్థ కార్యకలాపాలపై ఫోకస్ పెట్టిన సంగతి తెలిసిందే. తెలుగు రాష్ట్రాలు సహా దేశ వ్యాప్తంగా పీఎఫ్ఐ సంస్థ కార్యాలయాలు సహా సభ్యుల ఇళ్లపై వరుస సోదాలు నిర్వహించింది. ఇప్పటికే ఎన్ఐఏ పలువురు పీఎఫ్ఐ లీడర్లను అరెస్టు కూడా చేసింది. దేశంలో మొత్తం 8 రాష్ట్రాల్లో పిఎఫ్ఐ సంస్థతో సంబంధం ఉన్న అనేక మంది వ్యక్తులు, సంస్థ ఆఫీసుల్లో సోదాలు కొనసాగాయి.. యూపీ, మధ్యప్రదేశ్, కేరళ, పంజాబ్, ఢిల్లీ, కర్ణాటక, గుజరాత్, అసోంలో ఈ దాడులు జరిగాయి. ఈ ఆపరేషన్ లో ఇంటలిజెన్స్ బ్యూరోతో పాటు సోదాలు జరిగిన రాష్ట్రాల పోలీసులు కూడా సాయం చేశారు.

## హైకోర్టుకు సీబీఐ.... ఫైల్స్ ఇవ్వని సీఎస్

హైదరాబాద్, ఫిబ్రవరి 10,: మొయినా బాద్ ఫామ్‌హౌస్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేల కొనుగోళ్ళ కేసులో సీబీఐ ఏకంగా ఐదు సార్లు తెలంగాణ చీఫ్ సెక్రటరీకి లేఖ రాసింది. కోర్టు ఆదేశాల ప్రకారం తమకు ఆ కేసు ఫైల్స్ అను అప్పగించాలని విజ్ఞప్తి చేసింది. కానీ తెలంగాణ సీఎస్ మాత్రం స్పందించలేదు. మరో వైపు సుప్రీంకోర్టులో ఈ కేసు పదిహేడో తేదీన విచారణకు రానుంది. అప్పటి వరకూ సీబీఐ ఎదురు చూస్తుందా లేకపోతే.. ప్రత్యామ్నాయ మార్గాలను చూసి రంగంలోకి దిగుతుందా అన్నది చర్చనీయాంశంగా మారింది. ఫామ్ హౌస్ కేసులో కీలక పాత్ర పోషించిన ఆ నలుగురు ఎమ్మెల్యేలకు సంకటస్థితి ఏర్పడింది. అసలే ఎన్నికల ఏడాది? అందులో సీబీఐ విచారణ.. పరిణామాలు ఎలా ఉంటాయోనన్న ఆందోళన బీఆర్ఎస్ నేతల్లో కనిపిస్తోంది. బహిరంగంగా చె?ప్పక పోయినా ఇటు నిందితులు, అటు పోలీసు ఉన్నతాధి కారుల బలవడం ఖాయమని రాజకీయ వర్గాలు గుసగుసలాడుతున్నాయి. వాస్తవాలు ఎలావున్నా ఆ పరిణామాలు ఎన్నికలపై ఉంటాయన్న వాదన వినిపిస్తోంది. ఈ కేసులో బీజేపీ తో సంబంధాలున్న డీల్ వీరులు ముగ్గుర్ని తెరపైకి తెచ్చి విచారిస్తే, ఎవరెవరి పేర్లు బయటకు వస్తాయో నన్న ఆందోళన కనిపిస్తోంది. సీబీఐకి వివరాలు ఇవ్వకపోవడం కోర్టు ధిక్కరణ కిందకు వస్తుంది. ఈ విషయంలో సీబీఐ న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తే కొత్త చీఫ్ సెక్రటరీ చాలా ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉంది. అదే సమయంలో ఫామ్ హౌస్ కేసు సీబీఐ చేతికి వెళ్తే దరాబాద్, సైబరా బాద్ కమిష నర్లు కూడా ఇబ్బందులు న్యాయ పరమైన చిక్కుల్లో పడనున్నారు. ప్రభుత్వ పెద్దలు చెప్పినట్లు-గా చేస్తూ రాజకీయ కుట్రలు చేస్తున్నారని స్టీఫెన్‌పై బీజేపీ నేతలు ఇప్పటికే తీవ్రమైన ఆరోపణలు చేశారు. సిట్‌కు నేతృ త్వం వహించిన సీవీ.ఆనంద్‌ను కూడా సీబీఐ ప్రశ్నించే అవకాశం లేకపోలేదని అంచనా వేస్తున్నారు. అందుకే ఇప్పుడు అందరూ ప్రభుత్వ పెద్దల వైపే చూస్తున్నారు. నిజానికి ఈ కేసు సీబీఐకి చాలా రోజుల క్రితమే వచ్చింది. వెంటనే విచారణ ప్రారంభించవచ్చు. తెలంగాణ సర్కార్ అప్పీల్ కు వెళ్లిందని సీబీఐ దూకుడుగా ఎలాంటి నిర్ణయాలు తీసుకోలేదు. కనీసం కేసు కూడా నమోదు చేయలేదు. అదే సమయంలో తమకు కేసు వివరాలు, ఫైల్స్ ఇవ్వాలని పదే పదే చీఫ్ సెక్రటరీకి లేఖలు రాస్తోంది. తెలంగాణలో సీబీఐకి జనరల్ కన్సెంట్ రద్దు చేశారు. ఈ కారణంగా కోర్టు ఆదేశించినప్పటికీ తెలంగాణ ప్రభుత్వ అనుమతి తప్పనిసరి. అయితే ఇది లాంఛనమే. కోర్టు ను కాదనే అధికారం తెలంగాణ ప్రభుత్వానికి లేదు. అయితే ఇది నేరుగా ప్రభుత్వానికి సంబంధించిన కేసు కావడంతో.. తాత్సారం చేస్తున్నారు. సీబీఐ చేతికి కేసు వెళ్తే సాక్ష్యాలు ధ్వంసమవుతాయని అంటున్నారు. ఇదే విషయాన్ని సుప్రీంకోర్టుకు చెబుతున్నారు. ఇప్పుడు సీబీఐ తెలంగాణతో సంబంధం లేకుండా.. ఢిల్లీలో కేసు నమోదు చేసి వెంటనే దర్యాప్తు చేయడానికి అవకాశం ఉంది.

## రాజకీయ నాయకుల నోట మావోయిస్టులపై సానుభూతి

వరంగల్, ఫిబ్రవరి 10, :రాజకీయ పార్టీలు మావోయిస్టులను ఎందుకు ఎంచుకుంటున్నాయి. ప్రజల్లో సానుభూతి పెంచుకొని ఓట్ల రూపంలో అధికారంలోకి రావడానికా అంటే అవుననే సమాధానం వస్తుంది. ప్రజలను మెప్పించడానికి రాజకీయ నాయకుల నోట మావోయిస్టులపై సానుభూతి మాటలు వినిపిస్తున్నాయి. నాయకులకు ఈ మాటలు కొత్తేమికాదు. గతంలో, ఇప్పుడు అధికారంలో ఉన్న ప్రభుత్వాలు మావోలపై వ్యాఖ్యలు చేసి అధికారంలోకి వచ్చినవే. ఇప్పుడు పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి మావోలపై సానుభూతి మాటలు మాట్లాడారు. రాజకీయనాయకులకు మావోలపై సానుభూతి చూపెట్టనిదే అధికారంలోకి రామనే విషయం తెలిసిందా? అంటే అవుననే అంటున్నారు స్థానిక నేతలు. పార్టీలు అధికారానికి దూరమైన సందర్భాల్లో మావోలు గుర్తుకు వస్తారు. ఉత్తర తెలంగాణతో పాటు దక్షణ తెలంగాణలోని కొన్ని ప్రాంతాల్లో మావోలపై సానుభూతి ఎక్కువగా ఉంటుంది. ప్రజల్లో ఉన్న సానుభూతిని మావోయిస్టుల కంటే రాజకీయ నాయకులే ఎక్కువగా వాడుకుంటారు. ప్రజల్లో మావోలపై ఉన్న సానుభూతి ఓట్ల రూపంలో రాబట్టుకోవడానికి నాయకులు అధికారం కోల్పోయిన ప్రతిసారి మావోలపై ప్రేమను చూపెడతారు. గతంలో అధికారంలో ఇప్పుడు అధికారంలో ఉన్న పార్టీలు సైతం మావోయిస్టులను ఓట్ల కోసం వాడుకున్నవారే. తాజాగా పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి హాత్ సే హాత్ యాత్రలో ఉద్యమాల గడ్డ వరంగల్ లో మావోయిస్టులపై సానుభూతి మాటలు మాట్లాడి జనాలతో చప్పట్లు కొట్టించుకున్నారుఅయితే రాజకీయ నాయకులకు మావోయిస్టులపై ప్రేమ చూపెట్టడం కొత్తేమికాదు. తొమ్మిది సంవత్సరాలు అధికారంలో ఉన్న టీడీపీని గద్దె దించడంకోసం వైఎస్ఆర్ అధికారంలోకి వస్తే మావోయిస్టులతో చర్చలు జరిపి వారి సూచన మేరకు పరిపాలనను కొనసాగిస్తామని చెప్పారు. దీంతో ప్రజల నుంచి ఓట్లు పడడానికి, కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి దోహదపడింది. అయితే మావోలతో జరిపిన చర్చలు సఫలం కాలేదు. కాంగ్రెస్ పార్టీ రెండు పర్యాయాలు అధికారంలో ఉంది. ఉద్యమ పార్టీగా కొనసాగిన ఇప్పటి బీఆర్ ఎస్ సైతం తెలంగాణ ఏర్పడిన తరువాత మావోయిస్టు పార్టీ అజెండానే టీఆర్ఎస్ అజెండా అని కేసీఆర్ అధికారంలోకి వచ్చారు. రెండు పర్యాయాలుగా అధికారంలో కొనసాగుతున్న మావో అజెండాను కొనసాగించలేదు.కాంగ్రెస్ పార్టీ అధికారానికి దూరమై పది సంవత్సరాలు కావస్తోంది. సార్వత్రిక ఎన్నికలకు సమయం దగ్గర పడుతుండటంతో కాంగ్రెస్ పార్టీ పాదయాత్రలు మొదలుపెట్టింది. పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ఉమ్మడి వరంగల్ జిల్లా వేదికగా హాత్ సే హాత్ జూడో యాత్రను చేపట్టాడు. అది కూడా గిరిజన పోరాట వీరవనితలు సమ్మక్క సారాలమ్మ కొలువైన మేడారం నుంచి యాత్ర మొదలుపెట్టారు. ములుగు కేంద్రంలో మావోయిస్టులకు సానుభూతిగా మాట్లాడారు రేవంత్. అయితే వైఎస్ఆర్, కేసీఆర్ స్టైల్లో కాకుండా ప్రజలు, మావోయిస్టులు తేల్చుకోవాలనే విధంగా మాట్లాడారు. రాష్ట్రంలో గడీల పాలన సాగుతుంది. గడీలను కూల్చిన చరిత్ర మావోలకు ఉంది. కేసీఆర్ గడీ అయిన ప్రగతి భవన్ ను మావోయిస్టులు బాంబులతో కూల్చాలని రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. గడీలు ప్రజలకు అవసరం లేదని మాట్లాడారు రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై బీఆర్ఎస్ నేతలు మాటల దాడికి దిగడంతో పాటు చట్ట వ్యతిరేకంగా మాట్లాడిన రేవంత్ పై పోలీస్ లకు ఫిర్యాదు చేశారు. అయితే రేవంత్ రెడ్డి తన వ్యాఖ్యలను సమర్థించుకున్నారు. మావోలతో చర్చలు జరుతామని వైయస్ఆర్, మావో అజెండాను అమలు చేస్తానన్న కేసీఆర్ మాటలకు ప్రజలు నమ్మిఓట్లు వేసారో తెలియదు కానీ. ఇద్దరు నేతలు రెండు పర్యాయాలు అధికారంలోకి వచ్చారు. మరి రేవంత్ రెడ్డి మావోల సానుభూతి మాటలతో ఓట్లు రాలుతాయో... అధికారంలోకి వస్తారో వేచిచూడాలి.

# గ్రామ దేవతలకు బోనమెత్తిన మహిళలు



బోనకల్, ఫిబ్రవరి 10 ప్రజా పాలన ప్రతినిధి : మండల పరిధిలో లక్ష్మీపురం గ్రామంలో కొలువైన సీత సమేత రామచంద్ర గుడి ప్రతిష్ట శుక్రవారం జరిగింది. అదే విధంగా గ్రామ దేవతలు, ముత్యాలమ్మ, సత్యమ్మను ప్రతిష్టించారు. ఈ వార్షికోత్సవ సందర్భంగా గ్రామ దేవతలకు మహిళలు బోనమెత్తి మొక్కులు చెల్లించి తీర్థప్రసాదాలు అమ్మవార్లకు సమర్పించి తమ వేడుకలను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి, మేడేపల్లి రామ కోటయ్య, ఆలయ ధర్మకర్త చైర్మన్ కిలారు రామకోటేశ్వరరావు, కిలారుచిన్న వెంకటేశ్వరరావు, బెజవాడ మల్లికార్జునరావు, భక్తులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# థ్రోంబెక్టమీలో అత్యాధునిక చికిత్సతో యువకుడి ప్రాణాలు కాపాడిన బేగంపేట్ మెడికవర్ హాస్పిటల్స్ డాక్టర్లు




హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి ):బ్రెయిన్ స్ట్రోక్ తో ప్రాణాపాయస్థితిలో ఉన్న వ్యక్తికి ఎటువంటి సర్జరీ లేకుండా స్టంట్ వేసి రోగి ప్రాణాలను కాపాడారు బేగంపేట్ మెడికవర్ హాస్పిటల్స్ డాక్టర్లు.ఒక ప్రైవేట్ కంపెనీలో పనిచేస్తున్న అజయ్ కుమార్ అనే 32 సంవత్సరాల వ్యక్తి బ్రెయిన్ స్ట్రోక్ బారిన పడి ప్రాణాపాయస్థితికి చేరుకోగా వెంటనే తన సహోద్యోగులు హుటాహుటిన బేగంపేట్ లోని మెడికవర్ హాస్పిటల్స్ కి తరలించారు.ఎం ఆర్ ఐ స్కాన్ లో తనకి మెదడులో చిన్న రక్తపు గడ్డ ఉన్నట్లు గుర్తించిన డాక్టర్లు చీఫ్ న్యూరో సర్జన్ డాక్టర్ రణధీర్ కుమార్ ఆధ్వర్యంలో సర్జరీ అవసరంలేకుండానే మినిమల్లి ఇన్వేసివ్ పద్దతిలో స్టెంట్ (కాథెటర్ సక్షన్ మరియు స్టెంట్ రిట్రీవర్‌లను ఉపయోగించి మెకానికల్ థ్రోంబెక్టమీ) చేసి రోగిని కాపాడారు. ఈ సందర్భంగా డాక్టర్ రణధీర్ కుమార్ మాట్లాడుతూ తీవ్రమైన స్ట్రోక్ అనేది సెరెబ్రోవాస్కులర్ ఎమర్జెన్సీ అని,దీని కారణంగా మెదడుకు రక్త సరఫరాలో ఆకస్మిక అంతరాయం కలుగుతుందన్నారు.తీవ్రమైన స్ట్రోక్ చికిత్సలో సమయం కీలకమని గంట నుండి 3 గంటల విండో పీరియడ్ ఇంట్రావీనస్ టి పి ఎ (టిష్యూ ప్లాస్మినోజెన్ యాక్టివేటర్ లేదా సింపుల్ క్లాట్ బస్టర్ మెడిసిన్)తో థ్రాంబోసిస్‌కు అనుకూలంగా ఉంటుందని, 3 గంటలకు మించి క్లాట్ బస్టర్ ఔషధం యొక్క పరిమిత పాత్ర ఉందన్నారు. మెకానికల్ థ్రోంబెక్టమీ అనేది యాంటీరియర్ సర్క్యులేషన్ స్ట్రోక్‌లో 6 గంటల వరకు పృష్ఠ ప్రసరణలో మంచి ఫలితాలతో 12 గంటల వరకు తీవ్రమైన స్ట్రోక్‌కు సరైన సమయంగా తెలిపారు. ఇటువంటి సంఘటనలు జరిగినప్పుడు పేషెంట్ ని గంట నుంచి మూడుగంటల లోపు వ్యవధిలో హాస్పిటల్ కి తీసుకోని రాగలిగితే పేషెంట్ కి సర్జరీ అవసరం లేకుండా స్టంట్ వేసి కాపాడవచ్చు అని అన్నారు. మెడికవర్ హాస్పిటల్స్ గ్రూప్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ సతీష్ కుమార్ కైలాసం, సెంటర్ హెడ్ డాక్టర్ హృషీకేశ్ లు మాట్లాడుతూ అక్యూట్ బ్రెయిన్ ఎమర్జెన్సీని ప్రోటోకాల్ ఆధారిత చికిత్స ఇవ్వడం ద్వారా రోగి ప్రాణాలను కాపాడవచ్చు. మెడికవర్ హాస్పిటల్స్ లో అన్ని రకాల స్ట్రోక్ ఆధారిత ప్రొటొకాల్స్ ని పాటిస్తూ అత్యవసర పరిస్థితులలో అత్యుత్తమ వైద్యాన్ని అందిస్తున్నామని అన్నారు . ఈ సందర్భంగా సమగ్రమైన స్ట్రోక్ సెంటర్ కలిగిన మెడికవర్ హాస్పిటల్స్ బేగంపేట లో ఇటువంటివి సాధ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్ న్యూరోసర్జన్ డాక్టర్ రణధీర్ కుమార్, మెడికల్ డైరెక్టర్ సతీష్ కైలాసం, న్యూరోఫిజిషియన్ డాక్టర్ గౌసుద్దీన్ , సెంటర్ హెడ్ హృషీకేశ్, డిప్యూటీ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

# శాసనమండలి ఉపాధ్యాయ ఎన్నికల షెడ్యూల్ విడుదల: వికారాబాద్ జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి



వికారాబాద్ బ్యూరో 10 ఫిబ్రవరి ప్రజాపాలన : శాసనమండలి ఉపాధ్యాయ నియోజకవర్గానికి ఎన్నికల షెడ్యూల్ విడుదల అయినందున, ఎన్నికల కోడ్ ను జిల్లాలో పకడ్బందీగా అమలుపరచాలని జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఎన్నికల కోడ్ అమలు పై జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా రెవెన్యూ అధికారి అశోక్ కుమార్, వికారాబాద్ ఆర్డీవో విజయ కుమారి, జిల్లా అధికారులు, తాసిల్దార్లు, ఎంపీడీవోలతో టెలికాన్ఫిరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలు గ్రామ పంచాయతీలలో రోడ్లపై ఉన్న ఫ్లెక్సీలు, బ్యానర్లు ఫోటోలను వెంటనే ఈ సాయంత్రం వరకు తొలగించాలని ఆదేశించారు. ముందుగా కార్యాలయాలలో ఉన్న ప్రజాప్రతినిధుల ఫోటోలు వెంటనే తొలగించి స్టోర్ రూమ్ లలో భద్రపరుచుకోవాలని ఆదేశించారు. ప్రైవేటు ఆస్తులపై పోస్టర్లో బ్యానర్లు పెట్టుకోవాలనుకుంటే తప్పకుండా అనుమతి పొంది ఉండాలన్నారు. లేకుంటే వాటిని కూడా తొలగించాలని సూచించారు. గోడలపై ఉన్న వాల్ పెయింటింగ్స్, పోస్టర్లను కూడా తొలగించాలని సూచించారు. జిల్లాలో ఎక్కడ కూడా ఎన్నికల కోడ్ ఉల్లంఘన జరగకుండా అధికారులు జాగ్రత్తలు వహించాలని అన్నారు. ఎన్నికల కోడ్ ఉన్నంతవరకు అధికారులు ఎవ్వరు కూడా కలిసి బహిరంగ సభలలో పాల్గొనకూడదని, సమావేశాలు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు నిర్వహించరాదని తెలియజేశారు. తమ తమ పరిధిలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ కు విరుద్ధంగా ఎలాంటి పనులు చేపట్టకూడదని ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

కలెక్టర్ కార్యాలయాన్ని తమ స్వంత ఇంటిలా పరిశుభ్రంగా ఉంచుకోవాలి :

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ కొత్తగా నిర్మించుకున్న కలెక్టర్ కార్యాలయాన్ని ప్రతి ఒక్క అధికారి తమ తమ కార్యాలయాలను సొంత ఇంటి లాగా పరశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. ప్రతిరోజు మూడుసార్లు టాయిలెట్స్ లను పరిశుభ్రపరుచుటకు స్కావెంజర్లను ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. తమ ఆఫీస్ సబార్డినేట్లతో కార్యాలయాలలో పరిశుభ్రత పనులను చేపట్టి పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కార్యాలయంలోని పాత ఫర్నిచర్లకు ఉన్న స్టిక్కర్లను తొలగించి కలరింగ్ చేయించాలని ఆదేశించారు. సిబ్బంది అందరూ సమయపాలన పాటించే విధంగా చూడాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని కార్యాలయాలను అధికారులతో కలిసి తనిఖీ చేశారు. కార్యాలయానికి గరజరైన వారి పట్ల ఆరా తీశారు.

# ఘనంగా కాంగ్రెస్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలు





మేడిపల్లి, ఫిబ్రవరి 10 (ప్రజాపాలన ప్రతినిధి) : ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలను హబ్సిగూడలోని పార్టీ కార్యాలయంలో కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. రాగిడి లక్ష్మారెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని ఉప్పల్ నియోజకవర్గం పరిధిలోని పలు డివిజన్లో సేవా కార్యక్రమాలు, రక్తదాన శిబిరాలు నిర్వహించారు. ఉప్పల్ డివిజన్లోని స్వరూప్ నగర్లో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాగిడి లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలు కోలాహలంగా నిర్వహించారు. ఉప్పల్ నియోజకవర్గం చిల్కానగర్ డివిజన్లో మధుర చారిటబుల్ ట్రస్ట్ ఉచిత కంప్యూటర్ శిక్షణ కేంద్రం నిర్వాహకులు, శిక్షణా కేంద్రం మహిళలు రాగిడి లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.రాగిడి లక్ష్మారెడ్డి జన్మదిన సందర్భంగా హబ్సిగూడ డివిజన్ వివి నగర్లో గల కార్యాలయంలో మెగా రక్తదాన శిబిరాన్ని కార్యకర్తలు అభిమానులు ఏర్పాటు చేసి రక్తదాన శిబిరంలో రక్తదానం చేశారు. అనంతరం హబ్సిగూడ డివిజన్ పరిధిలోని వివి నగర్ లో ఏర్పాటుచేసిన జన్మదిన కార్యక్రమానికి ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్లో నుండి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని బాణాసంచా పేల్చి, డప్పు వాయిద్యాలతో, గజమాలతో రాగిడి లక్ష్మారెడ్డి సత్కరించారు.రాగిడి లక్ష్మారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారిలో టిపిసిసి మేకల శివారెడ్డి, కాంగ్రెస్ నాయకులు మేడల మల్లికార్జున్, సుధాకర్ శెట్టి, తోఫిక్, రఫిక్,ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్లకు సంబంధించిన కంటెస్టెడ్ కార్పొరేటర్లు, అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు, సీనియర్ నాయకులు, మహిళా నాయకురాలు, యువజన విభాగం, విద్యార్థి విభాగం, మహిళా విభాగం, ఎస్సీ సెల్ విభాగం, ఎస్టీ సెల్ భాగం, మైనార్టీ విభాగం, జనరల్ విభాగం, సేవాదళ్, ఎన్ ఎస్ యు ఐ, తదితర విభాగాల చెందిన నాయకులు కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు.

# ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమంలో అన్నదానం




మధిర ఫిబ్రవరి 10 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో శుక్రవారం నాడుజనహృదయనేత పొంగులేటి విశ్వాసపాత్రుడు మంచితనానికి మారుపేరు శ్రీ తుంబూరు దయాకర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమంలో కేకు కట్ చేసి పండ్లు అన్నదానం నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మధిర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కోట రాంబాబు లాయర్ చావలి రామరాజు ఎర్రగుంట లక్ష్మి రమేష్ తాండ్ర తిరుమలరావు నల్లబోతుల నరసింహారావు దోర్నాల సంతోష్ రత్నబాబు అల్లాడి లాలు తమ్మిశెట్టి బాలకృష్ణ కంభంపాటి సురేష్ ఆర్కే ఫౌండేషన్ రెస్క్యూ టీం చైర్మన్ డాక్టర్ .దోర్నాల రామకృష్ణ జ్యోతి ఆర్కే సుదర్శన్ పాల్గొన్నారు.

# రైతులకు క్షేత్ర ప్రదర్శనపై అవగాహన కార్యక్రమం

**వ్యవసాయ విస్తరణ అధికారి నాగినేని నాగసాయి**



బోనకల్ ,ఫిబ్రవరి 10 ప్రజాపాలన ప్రతినిధి: మండల పరిధిలోని మోటమర్రి గ్రామంలో భాస్వరం ఎరువును(పి ఎస్ బి) కరిగించే జీవన ఎరువుల పంపిణీ, వాడకం పొందే ప్రయోజనాలను గూర్చి వ్యవసాయ విస్తరణ అధికారి నాగినేని నాగసాయి రైతులకు క్షేత్ర ప్రదర్శన ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ విస్తరణ అధికారి మాట్లాడుతూ భూసార పరీక్షల ఫలితాల ప్రకారం భాస్వరం నిల్వలు ఎక్కువగా వున్నా అవి భూమికి అందుబాటులో లేకపోవడం వలన భాస్వరాన్ని కరిగించే జీవన ఎరువులు వాడటం ద్వారా మంచి ఫలితాలు రాబట్టవచ్చునని వివరించారు.పంట ఎదుగుదలలో భాస్వరం వంటి స్థూల పోషకం కీలక మైనదనీ, భాస్వర పోషకం వేర్ల అభివృద్ధి కి వివిధ జీవ క్రియలలో క్రియాశీలకంగా వ్యవహరిస్తుందనీ,అదేవిధంగా ఎంజైమ్ లను,సేంద్రియ ఆమ్లాలను ఉత్పత్తి చేసి పంట ఎదుగుదలకు దోహదం చేస్తుంది అని పేర్కొన్నారు. ఎకరాకు 2 కేజీల పి యస్ బి ఎరువును 200 కేజీల పశువుల ఎరువుతో కానీ లేక వానపాముల ఎరువు తో కలిపి ఆఖరి దుక్కిలో లేదా ఆఖరి దమ్ము లో సమానంగా వేదజల్లవలెననీ, అంతే కాకుండా 100 మిల్లి లీటర్ నీటిలో,10 గ్రాముల బెల్లం కలిపి 200 గ్రాముల పి యస్ బి జీవన ఎరువు ఎకరాకు సరిపడా విత్తనం కు విత్తనశుద్ధి చేయడం ద్వారా మంచి ఫలితాలను సాధించవచ్చు అని రైతులకు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు చిట్టిమోదు నాగేశ్వరరావు, ఉమ్మినేని భాస్కరరావు, వంగల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వేలాల జాతర ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించాలి

**రాజస్వ మండల అధికారి వేణు**

మంచిర్యాల బ్యూరో, ఫిబ్రవరి 10, ప్రజాపాలన :మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లాలోని జైపూర్ మండలంలో ఈ నెల 18, 19, 20 తేదీలలో నిర్వహించే వేలాల జాతర ఏర్పాట్లను సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పకడ్బంధీగా నిర్వహించాలని రాజస్వ మండల అధికారి వేణు తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఆర్.డి.ఓ. కార్యాలయంలో వేలాల జాతర ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజస్వ మండల అధికారి మాట్లాడుతూ వేలాల జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని రకాల సదుపాయాలు ఏర్పాట్లు చేయాలని తెలిపారు. మండల తహశిల్దార్ ఏర్పాట్ల ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ఆలయ ప్రాంగణంలో మౌళిక ఏర్పాట్లు చేయాలని, వైద్య-ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి అవసరమైన మందులతో పాటు సిబ్బందిని అందుబాటులో ఉంచాలని తెలిపారు. జాతరలో శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలుగకుండా, అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు శాఖ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించాలని తెలిపారు. జిల్లా పంచాయతీ శాఖ ఆధ్వర్యంలో అంతర్గత రహదారులు, మురుగు కాలువలు, ఆలయ పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచాలని, బ్లీచింగ్ పౌడర్ పిచికారి చేయాలని, విద్యుద్దీపాలు, గోదావరి పుష్కరఘాట్లలో పారిశుద్ధ్య ఏర్పాట్లు చేయాలని తెలిపారు. రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆధ్వర్యంలో వేలాల జాతరకు వెళ్ళేందుకు వివిధ ప్రాంతాల నుండి అవసరమైన బస్సులను ఏర్పాటు చేయాలని, విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చూడాలని, అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో అగ్ని ప్రమాదాల నివారణ కొరకు అగ్నిమాపక యంత్రాలతో సిద్ధంగా ఉండాలని, మత్సశాఖ ఆధ్వర్యంలో గోదావరి తీరంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా గజ ఈతగాళ్ళను అందుబాటులో ఉంచాలని తెలిపారు. నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో జాతర కోసం వచ్చే భక్తుల కొరకు గోదావరి తీరంలో త్రాగునీరు, మూత్రశాలలు, తాత్కాలిక స్నానపు గదులు, దుస్తులు మార్చుకునే గదులను ఏర్పాటు చేయాలని తెలిపారు. సంబంధిత శాఖల అధికారులు పూర్తి స్థాయి ఏర్పాట్లతో జాతర విజయవంతం చేసేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈ.ఓ. రమేష్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | |
|---|---|---|
| నరోత్తమ్‌రెడ్డి | - మేడిపల్లి | - 9346970159 |
| వెంకటస్వామి | - మంచిర్యాల | - 9515048103 |
| ఎం. గైబులు | - వికారాబాద్ | - 9704570475 |
| టి.రాంబాబు | - శేర్లింగంపల్లి | - 6301925113 |
| సత్య కిషోర్ | - అమీర్‌పేట | - 6309723472 |
| బోడ మనోహర్ నంద | - కరీంనగర్ | - 9492927684 |
| రాజేందర్ ప్రసాద్ | - ఖమ్మం | - 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | - మధిర | - 9030821362 |
| పసుపులేటి ఈశ్వర్‌తేజ | - మధిర రూరల్ | - 6305269141 |
| సి.మల్లేష్ | - ఇబ్రహీంపట్నం | - 9618028334 |
| దుంపాల రాజేష్ | - మేడ్చల్ | - 9000178307 |
| వై.నర్సింహులు | - తాండూరు | - 7207677049 |
| గొట్టె సురేందర్ | - మంచిర్యాల టౌన్ | - 9248528680 |
| ఎన్.బండయ్య | - చేవెళ్ల | - 9959032940 |
| నరేందర్ | - చేవెళ్ల | - 9490148304 |
| ఎం.పరమేష్ | - శంకరపల్లి | - 7989723793 |
| జి.అర్జున్ | - శంకరపట్నం | - 7386777544 |
| ఎం.యాదయ్య | - చేవేళ్ల నియోజకవర్గం | - 8328236516 |
| ఎం.మురళీ | - షాబాద్ | - 9989770468 |
| తల్లాడ బాబురావు | - వైరా | - 9848236015 |
| ఈశ్వర్ రవితేజ పసుపులేటి | - రూరల్ మధిర | - 6305269141 |
| భుక్య శ్రీనివాస్ | - బోనకల్ | - 8688810293 |

# వికారాబాద్ ప్రాంత సమస్యలను పరిష్కరించండి

## నర్సింగ్ కళాశాల, టూరిజం ఆవశ్యకత
## స్టేడియంల నిర్మాణాలు చేపట్టాలి
## ఆర్ అండ్ బి రోడ్ల దుస్థితి మారాలి
## లింగ వివక్ష మార్చేందుకే కళ్యాణ లక్ష్మి
## ఆడపిల్ల పుడితే భార్యను తన్ని తరిమేసే దుర్నీతి మారాలి
## అసెంబ్లీ సభా సాక్షిగా సమస్యల చిట్టాను సభ ముందుకు
## వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్



వికారాబాద్ బ్యూరో 10 ఫిబ్రవరి ప్రజాపాలన : ఒక ప్రాంతం అభివృద్ధి చెందాలంటే సమయం సందర్భాన్ని తప్పక వినియోగించుకోవాలి. సమస్యలను మళ్లీమళ్లీ అధినాయకత్వం దృష్టికి తీసుకు రాగలగాలి. అప్పుడే రాజకీయ నాయకుని పరిపక్వత వ్యక్తం అవుతుంది. రాజకీయ నాయకునిగా ఎదగడానికి ప్రజా సమస్యలను అసెంబ్లీ సమావేశాలలో అందరి దృష్టికి తెస్తే అందరి దృష్టి ఆ సమస్యలపై పడుతుంది. అధినాయకత్వం ఆ ప్రాంత అభివృద్ధికి తప్పనిసరిగా సహకారం అందిస్తారని చిన్న ఆశ. ఆ ఖోవలోనే వ్యక్తే వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్. గురువారం జరిగిన అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమావేశాలలో వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ కు వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారు. వికారాబాద్ ప్రాంత సమస్యల పుట్ట చిట్టాను ఒక్కొక్కటిగా శాసన సభాధ్యక్షుడు పోచారం శ్రీనివాస్ రెడ్డి ద్వారా సభ ముందు పెట్టారు. ఒకవైపు అధినాయకత్వాన్ని మెచ్చుకుంటూ మరోవైపు సమస్యల చిట్టాను సవినయంగా శాసన సభలో ప్రస్తావించారు. వికారాబాదును జిల్లాగా ప్రకటించినందుకు, వికారాబాద్ ప్రాంతానికి మెడికల్ కళాశాల ను మంజూరు చేసిన సీఎం కేసీఆర్ కు సంబంధిత మంత్రికి ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు. సీఎం కేసీఆర్ ను కోరేది ఏమంటే వికారాబాద్ ప్రాంతానికి నర్సింగ్ కళాశాల అలాగే ప్రముఖ దేవస్థానం శ్రీ అనంతపద్మనాభ దేవాలయం ప్రాంతంలో టూరిజాన్ని అభివృద్ధి చేయడానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. వికారాబాదుకు గతంలోనే స్టేడియం మంజూరైనప్పటికీ దానిని ఇంతవరకు పురోగతి సాధించకపోవడం విచారకరం. మర్పల్లిలో మినీ స్టేడియం ఏర్పాటు కొరకు ప్రత్యేకంగా కృషి చేయాలని కోరారు. మర్పల్లి పట్టణంలో ఆర్ అండ్ బి రోడ్లు పూర్తిగా ధ్వంసం అయ్యాయని వివరించారు. వికారాబాద్ లో విద్యుత్ సమస్యలు వర్ణనాతీతమని ప్రస్తావించారు. విద్యుత్ సమస్యల పరిష్కారానికి 33 కెవి సబ్ స్టేషన్ ను మోమిన్పేట్ బంట్వారం మధ్య ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. ఆర్ అండ్ బి రోడ్ల పరిస్థితి మరీ అధ్వానంగా తయారయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ధారూర్ మండల కేంద్రంలో రోడ్డును సెంట్రలైజ్ చేసి డివైడర్లు నిర్మించాలని సూచించారు. బార్వాద్, మాల సోమవారం మధ్య బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలన్నారు. మోమిన్ పెట్ మండల పరిధిలోని టేకులపల్లి గ్రామ సమీపంలో బ్రిడ్జి నిర్మాణం చేపట్టాల్సిన ఆవశ్యకత ఉందని గుర్తు చేశారు. వికారాబాద్ నుండి గోధంగూడ, గోధంగూడ నుండి నాగారం వరకు. వికారాబాద్ నుండి మైలార్ దేవరంపల్లి, మైలార్ దేవరంపల్లి నుండి జిన్నారం వరకు గల రోడ్డును డబుల్ రోడ్డుగా మార్చాలని సూచించారు.

లి లింగ వివక్ష మార్చేందుకే కళ్యాణ లక్ష్మి :

కెసిఆర్ కిట్ లక్ష్యం ప్రతి ఇంట ఆడపిల్ల పుడితే ఆ కుటుంబానికి 13వేల రూపాయలు బిఆర్ఎస్ ప్రభుత్వం అందించడం అభినందనీయం అని ప్రశంసించారు. లింగ వివక్షను మార్చేందుకే సీఎం కేసీఆర్ కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలను ప్రవేశపెట్టారని శాసనసభ సాక్షిగా గుర్తు చేశారు. రెండవసారి ఆడపిల్ల పుడితే భార్యను తన్ని తరిమేసే భర్త, మూడవసారి ఆడపిల్ల పుట్టిందని ఇంటి నుండి భార్యను గెంటేసిన భర్త అనే మాటలను తరచుగా వింటామని అన్నారు. ఆడపిల్ల పుట్టడానికి ప్రధాన కారకులు ఎవరని ఎమ్మెల్యే ప్రశ్నించారు. వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ తాను ఒక వైద్యునిగా సైన్స్ ప్రకారం ఆడపిల్ల పుట్టడానికి గల ఒక వివరణ ఇచ్చారు. మగవారిలో ఎక్స్, ఎక్స్ క్రోమోజోములు, ఆడవారిలో ఎక్స్, వై క్రోమోజోములు ఉంటాయన్నారు. ఎక్స్, ఎక్స్ క్రోమోజోములు ఫలదీకరణం చెందితే ఆడపిల్ల పుడుతుంది. ఎక్స్, వై క్రోమోజోములు ఫలదీకరణం చెందితే మగ పిల్లవాడు పుడతాడని సభా సాక్షిగా సంపూర్ణ వివరణ ఇచ్చారు. ఇంటి నుండి తన్ని తరిమేయాల్సింది భార్యనా...? భర్తనా...? అని ఎమ్మెల్యే ఆనంద్ ప్రశ్నించారు. వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ తాను అడిగిన ప్రశ్నల పరంపర అనంతరం స్వస్తి ప్రజాభ్యాం పరిపాలయంతాం న్యాయేన మార్గేణ మహీ మహేశాం తెలంగాణ శుభమస్తు నిత్యం భారత సమస్త సుఖినోభవంతు జై తెలంగాణ జై భారత్ జై కేసీఆర్ నినాదంతో ముగించారు.

# సీఎం కేసీఆర్ ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రాధాన్యత ఇవ్వాలి

## సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు




బోనకల్, ఫిబ్రవరి 10 ప్రజాపాలన ప్రతినిధి: కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ వ్యవస్థలను, కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను కార్పోరేట్ సంస్థలకు కట్టబెడుతుందని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు విమర్శించారు. మండల కేంద్రంలోని వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరుల భవనంలో సిపిఎం మండల స్థాయి విస్తృత సమావేశం లక్ష్మీపురం ఎంపీటీసీ జొన్నలగడ్డ సునీత అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్, కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో ప్రవేశపెట్టిన ప్రతిబిల్లికి పూర్తిస్థాయి మద్దతు తెలిపారని విమర్శించారు. అనేక అంశాల మీద బిజెపి ప్రభుత్వానికి ప్రతిపక్షాలు వ్యతిరేకిస్తున్న మద్దతు తెలిపిన కేసీఆర్ నేడు బిజెపికి వ్యతిరేకంగా పోరాటం చేస్తానని బిఆర్ఎస్ పార్టీని ఏర్పాటు చేశారన్నారు. సిపిఎం బిజెపి మతతత్వ విధానాలకు నిరంతరం వ్యతిరేకంగా పనిచేస్తుందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అండదండల తోటే అదాని కోట్లకు పరిగెత్తాడని విమర్శించారు. పార్లమెంటులో అదాని అక్రమాలపై జేపీసీ కి ప్రతిపక్షాలు పట్టుబడితే భయంతోనే బిజెపి ప్రభుత్వం, ప్రధానమంత్రి వెనకడుగు వేస్తున్నారని విమర్శించారు. అదాని అవినీతి, అక్రమాలలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి భాగస్వామ్యం లేకపోతే పార్లమెంటులో జేపీసీ కి ఎందుకు భయపడుతుందని ప్రశ్నించారు. దేశ విదేశాలలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అదానికోసం కష్టపడుతున్నారని ఎద్దేవా చేశారు. బిజెపి అన్ని వ్యవస్థలను నాశనం చేస్తూ సమైక్య స్ఫూర్తికి విరుద్ధంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. బిజెపి ఈ దేశాన్ని మతతత్వ విధానాలతో పరిపాలన చేయాలని చూస్తుందని విమర్శించారు. రాష్ట్రంలో పాగ వెయ్యటానికి బిజెపి విశ్వ ప్రయత్నాలు చేస్తుందని, కానీ సిపిఎం తమ శక్తి మేరకు ఆ ప్రయత్నాలను అడ్డుకుంటుందన్నారు. కేసీఆర్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు రుణమాఫీ, పోడు భూములకు పట్టాలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. విద్యుత్ సంస్థ ఏసిడి పేరుతో విద్యుత్ వినియోగదారులపై భారం మోపాలని ప్రయత్నం చేసిందని, ఆ ప్రయత్నాలను సిపిఎం పోరాటాలతో నిలువరించిందన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సీతారామ ప్రాజెక్టు పనులను పూర్తిచేసే జిల్లాను సస్యశ్యామలం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన నిధులు కేటాయించాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరించే ప్రజా వ్యతిరేక విధానాలపై సిపిఎం నిరంతరం రాజీలేని పోరాటాలు చేస్తుందని స్పష్టం చేశారు. లౌకిక విలువలకు కట్టుబడుతూ తమ పార్టీ ప్రజల పక్షాన పోరాటాలు చేస్తుందన్నారు. సీఎం కేసీఆర్ ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రాధాన్యత ఇవ్వాలని, లేనియెడల ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై పోరాటాలు చేస్తామని హెచ్చరించారు.

సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చింతలచెరువు కోటేశ్వరరావు, నాయకులు తుళ్లూరు రమేష్, కందిమళ్ళ రాధ, ఆళ్ల పుల్లమ్మ, గుడ్డారి ఉమ, కర్లకుంట దేవమణి, ఉమ్మనేని రవి, బోజడ్ల పుల్లారావు, కందికొండ శ్రీనివాసరావు, బంధం శ్రీనివాసరావు, కోట కాటయ్య, గుడ్డారు వెంకట నరసయ్య, మాదినేని వీరభద్రరావు, గుడిపూడి వెంకటేశ్వర్లు, కొమ్మినేని నాగేశ్వరరావు, మర్రి తిరుపతిరావు, ఏడునూతల లక్ష్మణరావు, కిలారి సురేష్, చిట్టిమోదు నాగేశ్వరరావు, సాధినేని జానకిరామయ్య, తాత వీరయ్య, పెద్దపోలు కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ, బీఆర్ఎస్ దుర్మార్గపు పాలనను అంతమొందించాలి..:

### రాష్ట్ర మాజీమంత్రి సంభాని చంద్రశేఖర్



తల్లాడ, ఫిబ్రవరి 10 (ప్రజా పాలన న్యూస్): కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలో ఉన్న దుర్మార్గపు పాలనను ప్రజలంతా ఐక్యతగా ఉండి అంతమొందించాలని రాష్ట్ర మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ అన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన పాదయాత్రకు సంఘీభావంగా తల్లాడలో సంభాని హత్ సే హాత్ జోడో యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లాలో కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించి మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీలు అనేక హామీలు ఇచ్చి వాటి అమలు చేయటంలో విఫలమయ్యారని దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగిందన్నారు. అనంతరం తల్లాడ పట్టణంలో ఇంటింటికి తిరిగి పార్టీ స్టిక్కర్లను అంటించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దగ్గుల రఘుపతి రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కాపా సుధాకర్, పట్టణ అధ్యక్షులు దగ్గుల నాగిరెడ్డి, నాయకులు కిరణ్, మజార్, రాఘవ, కార్యకర్తలు పాల్గొన్నారు.

## షాబాద్ మండల్ అంతారం గ్రామంలో ఉచిత కంటి పరీక్షా శిబిరం ఏర్పాటు



ప్రజా పాలన షాబాద్: షాబాద్ మండల్ అంతారం గ్రామంలో సర్పంచ్ బండి యాదమ్మ జంగయ్య ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షా శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది గ్రామంలోని కంటి సమస్యలున్న ప్రతి ఒక్కరు వచ్చి చెకప్ లు చేసుకొని కంటి సమస్యలను బట్టి ఉచితంగా అద్దాలు ఇవ్వడం జరిగింది ఆపరేషన్ అవసరం ఉన్న వాళ్ళకి మళ్లీ తెలియజేశామని చెప్పారు రాష్ట్రంలో ప్రజలందరికీ కంటి వైద్యం అందుబాటులోకి తీసుకురావడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రెండో విడత కంటి వెలుగు ద్వారా ఉచిత కంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగింది ఇందులో భాగంగానే శుక్రవారం నాడు అంతారం గ్రామంలో కంటి పరీక్ష శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా సర్పంచ్ బండి యాదమ్మ జంగయ్య మాట్లాడుతూ ఈ కంటి వెలుగు ప్రోగ్రాంని మన గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ 2018 ఆగస్టు 15 మల్కాపూర్ గ్రామ పంచాయతీల్లో ప్రారంభించారు మొదటి విడత కంటి వెలుగు ప్రోగ్రాంనీ ప్రజలు వినియోగించుకని విజయవంతం చేశారు అదేవిధంగా రెండో విడత కంటి వెలుగు ప్రోగ్రాంను గత వారంలో ఖమ్మం జిల్లాలో లాంచనంగా ప్రారంభించారు ఈ రెండో విడత కంటి వెలుగు ప్రోగ్రాం ని కూడా అదే స్థాయిలో విజయవంతం చేయాలని అన్నారు ఈ కంటి వెలుగు కార్యక్రమం ముఖ్య ఉద్దేశం బీద మధ్యతరగతి ప్రజలు కంటి సమస్యలతో బాధపడుతూ ఖరీదైన వైద్యం చేయించుకోలేరు కాబట్టి గ్రామాల్లో ఆ సమస్యను నిర్మూలించాలనే ముఖ్య ఉద్దేశంతో ముఖ్యమంత్రి కేసీఆర్ కంటి వెలుగు కార్యక్రమాన్ని తీసుకురావడం జరిగింది అని అన్నారు లిఈ కార్యక్రమంలో డాక్టర్ పి శ్రీనివాస్ ఎంఓ డాక్టర్ మీనాజుద్దీన్ ఖాన్, బలరాం ఎస్ ఓ,యు సి సువర్ణ హెచ్ /ఎస్ కే ఉమారాణి హెచ్ బి గోపాల్ హెచ్ ఎ వనజ అనురాధ సరిత మంగమ్మ రజియా( ఆశ ) డి శ్యామ్ వీ రాహుల్ డీఈవో స్వప్న రమేష్ వార్డు మెంబర్లు గ్రామ ప్రజలు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## పట్లూరు హనుమాన్ మందిర నిర్మాణానికి రూ.1,01116 విరాళం

### మర్పల్లి మండల జడ్పీటీసీ మధుకర్



వికారాబాద్ బ్యూరో 10 ఫిబ్రవరి ప్రజాపాలన : మర్పల్లి మండల పరిధిలోని పట్లూరు గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న హనుమాన్ మందిర నిర్మాణానికి 1,01,116 రూపాయలు ఆలయ నిర్మాణ కమిటీ చైర్మన్ దేవరదేశి అశోక్ ఆధ్వర్యంలో విరాళంగా అందజేశానని మర్పల్లి మండల జడ్పిటిసి మధుకర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరిలో ఆధ్యాత్మిక చింతన అలవాడేందుకే దేవాలయాలు ఎంతగానో ఉపయోగపడతాయని స్పష్టం చేశారు. నేటి యాంత్రిక జీవన పోరాటంలో మనిషి ఒక యంత్రంలా తయారయ్యాడని ఆవేదన వ్యక్తం చేశారు. యంత్రంలా పనిచేసే మనిషికి కాస్తయినా సమయము దొరికితే ధ్యానం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మర్పల్లి మండల వైస్ ఎంపిపి మోహన్ రెడ్డి, పట్లూర్ గ్రామ సర్పంచ్ దేవరదేశి ఇందిర అశోక్, సీనియర్ నాయకులు కోటమర్పల్లి రాచన్న, శ్రీనివాస్, మర్పల్లి బిఆర్ఎస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ గఫార్ మిత్రులు పట్లూర్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పండిట్ మరియు పిఇటిలకు ప్రమోషన్లు ఇవ్వాలి: టీచర్స్




మధిర ఫిబ్రవరి 10 ప్రజా పాలన ప్రతినిధి మండలం పరిధిలో మాటూరు ఉన్నత పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖలో ప్రస్తుతం చేపడుతున్న ప్రమోషన్లలో లాంగ్వేజ్ పండిట్లు మరియు పీఈటీలకు తక్షణమే ప్రమోషన్లు ఇవ్వాలని మాటూరు ఉన్నత పాఠశాల తెలుగు పండిట్ వేము రాములు హిందీ పండిట్ పి లక్ష్మి పిఈటి రమాదేవి రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రస్తుత ప్రమోషన్లలో అవకాశం కల్పించని కారణం చేత ఈ నెల మొదటి తారీకు నుంచి 9,10 తరగతులు బోధించకుండా నిరసన తెలియజేస్తున్నారు. ప్రతి ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్లు బోధించాల్సి ఉండగా, నిబంధనలకు విరుద్ధంగా గ్రేడ్ 2 పండితులచే బోధన చేస్తూ వారి శ్రమను దోచుకుంటూ గత 20 సంవత్సరాలుగా అన్యాయానికి గురి చేస్తున్నారు. చాలామంది ప్రమోషన్ లేకుండానే రిటైర్ అవుతూ వస్తున్నారు.తెలుగు మహాసభల సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ గారు ఇచ్చిన వాగ్దానాన్ని నెరవేరుస్తూ ప్రస్తుతం జరుగుతున్న ప్రమోషన్లలోనే తెలుగు, హిందీ, వ్యాయామ ఉపాధ్యాయులకు ప్రమోషన్లు వచ్చేలా కృషి చేయాలని ప్రభుత్వంకు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ నిరసన కార్యక్రమంలో సహచర ఉపాధ్యాయ బృందం ప్రధానోపాధ్యాయులు పాల్గొని సంఘీభావం ప్రకటించారు.


## బోదకాలు ఫైలేరియా వ్యాధి గ్రస్తులకు నిత్యవసర వస్తువులుపంపిణీ




మధిర ఫిబ్రవరి 10 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలోమదుపల్లి బస్తీ దవాఖానా నందు ఈరోజు మధిర మరియు చుట్టుపక్క గ్రామాలలో ఉన్నటువంటి సుమారు 35 మంది బోదకాలు వ్యాధిగ్రస్తులకు అత్యవసరమైన కిట్టు, ఒక టవలు, బకెట్,సోపు, ఆయింట్మెంట్ మొదలగు వస్తువులు మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీమతి విద్యాలత వెంకటరెడ్డి, కౌన్సిలర్స్ శ్రీమతితొగరు వరలక్ష్మి ఓంకార్, శ్రీమతి మేడికొండ కళ్యాణి కిరణ్, డాక్టర్ పృధ్వి, స్టాఫ్ నర్స్ భార్గవి, హెల్త్ అసిస్టెంట్ నాగేశ్వరరావు, వాయుపుత్ర వెంకటరెడ్డి, పుచ్చకాయల గాంధీ గారు తదితరులు ఈ కార్యక్రమంలో కానీ హాజరయ్యారు.



# యంగ్ హీరో వెనుక కుట్ర జరుగుతుందట!



రాజావారు రాణిగారు సినిమాతో యూత్ ఆడియన్స్ దృష్టిని ఆకర్షించిన కిరణ్ అబ్బవరం ఎస్ఆర్ కళ్యాణమండపం చిత్రంతో కమర్షియల్ సక్సెస్ ను తన ఖాతాలో వేసుకున్నాడు. అప్పటి నుండి కూడా కిరణ్ అబ్బవరం సినిమా అనగానే ప్రేక్షకుల్లో ఆసక్తి కనిపిస్తోంది. ఇటీవల ఆయన ఆశించిన స్థాయిలో సక్సెస్ లను సొంతం చేసుకోలేక పోయాడు. కానీ త్వరలో రాబోతున్న 'వినరో భాగ్యము విష్ణు కథ' సినిమా తో మరో విజయాన్ని తన ఖాతాలో వేసుకోబోతున్నట్లుగా నమ్మకం వ్యక్తం అవుతోంది. అల్లు అరవింద్ కాంపౌండ్ నుండి రాబోతున్న సినిమా అవ్వడంతో పాటు తాజాగా విడుదల అయిన ట్రైలర్ సినిమాపై అంచనాలు పెంచింది. ఒక విభిన్నమైన కాన్సెప్ట్ తో రూపొందిన ఈ సినిమా యూత్ కు కనెక్ట్ అయ్యే విధంగా ఉంది. సినిమాపై ఉన్న అంచనాల నేపథ్యంలో కిరణ్ అబ్బవరం మరింత జోష్ తో ప్రమోషన్ కార్యక్రమాల్లో పాల్గొంటున్నాడు. తాజాగా సినిమా ప్రమోషన్ లో భాగంగా ఒక ఇంటర్వ్యూలో కిరణ్ అబ్బవరం మాట్లాడుతూ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. తన గురించి సోషల్ మీడియాలో కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని.. తన గురించి వెనుక కుట్ర జరుగుతుంది అంటూ ఆరోపించాడు. కిరణ్ అబ్బవరం ను కిందకు లాగేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయట.. ఈ విషయాన్ని స్వయంగా ఆయనే అంటున్నాడు. కిరణ్ అబ్బవరం ను కిందకి లాగేది ఎవరు.. ఎవరికి ఆ అవసరం ఉందంటూ ఒక వర్గం సోషల్ మీడియా జనాలు చర్చ మొదలు పెట్టారు. పెద్ద ఎత్తున వినరో భాగ్యము విష్ణు కథ సినిమా యొక్క ప్రమోషన్ కార్యక్రమాలు చేస్తున్న నేపథ్యంలో మంచి స్పందన వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. కిరణ్ అబ్బవరం మంచి సినిమాలు చేస్తే కచ్చితంగా జనాలు ఆదరిస్తారు.. ఎవరో వెనక్కి లాగినా కూడా ఏం జరగదు.. కనుక మంచి కథలు ఎంపిక చేసుకుని ముందుకు వెళ్లడం ఉత్తమం. ప్రేక్షకులు తన నుండి ఎలాంటి కథలు కోరుకుంటున్నారో గుర్తించి కిరణ్ అబ్బవరం ఆ తరహా కథలు ఎంపిక చేసుకోవాలి.

# 'పఠాన్' వసూళ్ల కంటే షారూఖ్ వాచ్ పైనే కళ్లన్నీ!




రాజు రాజే! రారాజు రారాజే!! రాచరికం పోయినా రారాజులా బతికేవారు కొందరే ఉంటారు. బాద్ షా అని పిలిపించుకున్నా కింగ్ ఖాన్ గా అర్హత సాధించినా అది షారూఖ్ కే చెల్లింది. అతడి స్థానాన్ని రీప్లేస్ చేయగలిగే మొనగాడు దేశంలో పుట్టలేదని ఇన్నాళ్లు అభిమానులు గర్వించారు. కానీ ఇటీవలి కాలంలో పరిస్థితులు మారిపోయాయి. అజేయమైన విజయాలతో అరుదైన ట్రాక్ రికార్డును కలిగిన కింగ్ ఖాన్ ఐదేళ్లుగా నిద్రలేని రాత్రులు గడిపాడు. ఎట్టకేలకు యాక్షన్ థ్రిల్లర్ 'పఠాన్' ఘనవిజయంతో అతడు సవ్యంగా కంటిపై కునుకును ఆస్వాధిస్తున్నాడు. పఠాన్ 15వ రోజు 1000 కోట్ల క్లబ్ లో ప్రవేశించిందని తెలియగానే అతడిలో నూతనోత్సాహం కనిపించింది. అంతేకాదు.. రాజు రాజే.. ప్రజలను పాలించే చక్రవర్తి బాద్ షా నేనే! అనేంత ధీమా షారూఖ్ కి ఇప్పుడు వచ్చింది. ఇక అతడి విలాసవంతమైన వ్యవహార శైలి కూడా బయటపడింది. ఇన్నాళ్లు సైలెంట్ గా ఉన్న బాద్ షా ఇప్పుడు ఉరకలెత్తిన ఉత్సాహంతో కనిపిస్తున్నాడు. ఈవెంట్లు మీటింగుల్లో తనదైన వైఖరితో అల్ట్రా రిచ్ గా కనిపిస్తున్నాడు. అతడు ధరించిన ఓ వాచ్ ఖరీదు సుమారు 5 కోట్లు. అది ఇంతకీ ఏ బ్రాండ్? అంటూ ఆరా తీసేంతగా మెస్మరైజ్ చేసింది ఆ వాచ్. ఇంతకీ అది ఏ అంతర్జాతీయ కంపెనీ వాచ్? అంటే వివరాల్లోకి వెళ్లాలి. నిజానికి రెడ్ చిల్లీస్ ఎంటర్ టైన్ మెంట్ పేరుతో కింగ్ ఖాన్ వేల కోట్ల సామ్రాజ్యాన్ని సృష్టించాడు. భారతదేశంలోని ప్రజలంతా ఆదరించే అసమాన నటుడిగా తనను తాను తీర్చిదిద్దుకుని ఎదిగిన సెల్ఫ్ మేడ్ స్టార్ ఖాన్. ఇక అతడి ఆస్తుల విలువ అసాధారణం. షారూఖ్ అత్యంత విలువైన ఆస్తికి సింబాలిక్ గా అతని సముద్ర ముఖ (సీ-ఫేసింగ్) విలాసాల భవంతి 'మన్నత్'ని చూసేందుకు అభిమానులు పడిగాపులు పడతారు. దీని విలువ రూ.200 కోట్లు. ముంబైలో ఎన్నో ఆస్తులు అతడి సొంతం. అలాగే దేశ రాజధాని ఢిల్లీలో ఒక విలాసవంతమైన ఇంటిని కలిగి ఉన్నాడు. అలాగే %దీవీఔ% 6 సిరీస్ - 7 సిరీస్ కార్లు.. ఆడి బ్రాండ్ కార్లు సహా హై-ఎండ్ కార్లను సేకరించే దమ్మున్న వాడిగా ఖాన్ గురించి చెబుతారు. అయితే ఇప్పుడు ఐదు కోట్ల ఖరీదు చేసే అంతర్జాతీయ బ్రాండ్ వాచ్ తో మరోసారి వార్తలలో ప్రముఖుడయ్యాడు. పఠాన్ వసూళ్ల కంటే ఇప్పుడు అతడి ఖరీదైన వాచ్ అందరి దృష్టిని ఆకర్షిస్తోందంటే అతిశయోక్తి కాదు. 'పఠాన్' కోసం ఇటీవల జరిగిన ఒక ఈవెంట్ లో షారూఖ్ ఖాన్ తన నీలిరంగు చేతి గడియారంతో కనిపించాడు. సోగ్గాడిలా నలుపు రంగు సూట్ ను ధరించి స్టైలిష్ గా కనిపించాడు. అయితే ఆ సూట్ కంటే అతడి వాచ్ అందరి దృష్టిని ఆకర్షించింది. సామాన్య ప్రజలు జీవితాంతం సంపాదించినా ఇంత సంపాదించగలరా? అంటూ అహూతుల్లో ముచ్చట సాగింది. దీపికతో ఓ ఈవెంట్ లో కూడా అదే బ్లూ రిస్ట్ వాచ్ ధరించి షారూఖ్ కనిపించాడు. ఇది చాలా మంది అభిమానుల దృష్టిని ఆకర్షించింది. పదే పదే ఈ వాచ్ తో కింగ్ ఖాన్ పబ్లిక్ లో కనిపిస్తుంటే ప్రతి ఒక్కరూ ఇది ఏ బ్రాండ్ అంటూ ఆరా తీస్తున్నారు.

# "శాకుంతలం" కొత్త రిలీజ్ డేట్ వచ్చేసింది.!





స్టార్ హీరోయిన్ సమంత మెయిన్ లీడ్ లో నటించిన తన లాస్ట్ సినిమా "యశోద" తో తన కెరీర్ లో భారీ హిట్ అందుకోగా దీని తర్వాత సమంత నుంచి రానున్న లేటెస్ట్ చిత్రం "శాకుంతలం" కూడా ఒకటి. ఈ సినిమా కూడా పాన్ ఇండియా లెవెల్లో రిలీజ్ కి ప్లాన్ చేస్తుండగా దీనిని ప్రముఖ దర్శకుడు గుణశేఖర్ భారీ బడ్జెట్ తో తెరకెక్కించారు. అయితే ఈ సినిమా అనుకున్నట్టుగా మాత్రం రిలీజ్ డేట్ కి వాయిదా పడుతూ వస్తుంది. ఇక ఫైనల్ ఆ అయితే మేకర్స్ ఇప్పుడు సరికొత్త డేట్ ని అనౌన్స్ చేశారు. నిజానికి ఈ ఫిబ్రవరి రెండో వారం లోనే రిలీజ్ కావాల్సి ఉన్న ఈ చిత్రం వచ్చే నెల ఏప్రిల్ 14న రిలీజ్ చేస్తున్నట్టుగా కన్ఫర్మ్ చేశారు. మరి ఈ సినిమాలో సమంత మరో అద్భుతమైన రోల్ లో నటించగా తన కి మేల్ లీడ్ లో దేవ్ మోహన్ నటించాడు. అలాగే మణిశర్మ సంగీతం అందించగా దిల్ రాజు మరియు గుణ ఆర్ట్స్ వారు సంయుక్తంగా నిర్మాణం వహించారు.

# హీరోయిన్ ను పెళ్లాడిన డైరెక్టర్..




బాలీవుడ్లో వరుసగా పెళ్లి బాజాలు మోగుతున్నాయి. ఇటీవలే అతియా శెట్టి- కేఎల్ రాహుల్ కియారా-సిద్దార్థ్ జంటలు ఒక్కటవ్వగా.. తాజాగా మరో ప్రేమ జంట వివాహ బంధంలోకి అడుగుపెట్టింది. హిందీ దృశ్యం-2 దర్శకుడు అభిషేక్ పాఠక్ తన ప్రియురాలు శివలీకాను ఎట్టకేలకు వివాహం చేసుకున్నాడు . ఫిబ్రవరి 9వ తేదిన గోవాలో వీరి వివాహం ఘనంగా జరిగింది. గోవాలోని బీచ్ టౌన్లో రెండు రోజుల పాటు పెళ్లి అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వెడ్డింగ్కు స్నేహితులు బంధుమిత్రులు హాజరయ్యారు. అజయ్ దేవగన్ విద్యుత్ జమ్వాల్ కార్తీక్ ఆర్యన్ సన్నీ సింగ్ భూషణ్ కుమార్ నుష్రత్ భరుచ్చా లవ్ రంజన్ మరియు పలువురు ప్రముఖులు ఈ వివాహ వేడుకకు హాజరై యువ జంటను ఆశీర్వదించారు. దీనికి సంబంధించిన ఫోటోలు సోషల్ మీడియాలో పంచుకుంది ఈ కొత్త బాలీవుడ్ పెళ్లి జంట. ప్రస్తుతం వీరి పెళ్లికి సంబంధించిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరలవుతున్నాయి. శివాలికా తన ఇన్స్టాలో ఫోటోలు షేర్ చేస్తూ ఎమోషనల్ నోట్ రాసుకొచ్చింది. 'మీరు ప్రేమను కనిపెట్టలేదు. ప్రేమే మిమ్మల్ని కనిపెట్టినట్లుంది. మా ఇద్దరి బంధం ఆకాశంలో నక్షత్రాల మధ్య నిర్ణయించినట్లుంది. నా జీవితంలో ఈ రోజును ఎప్పటికీ మరిచిపోలేను. మా ప్రియమైన వారి మధ్య వివాహబంధంలోకి అడుగుపెట్టాం. ఇది మా జీవితంలో అత్యంత అద్భుత క్షణం. మా హృదయాలు ప్రేమ జ్ఞాపకాలతో నిండి ఉన్నాయి. ఈ కొత్త ప్రయాణాన్ని ప్రారంభించడానికి సిద్ధంగా ఉన్నాం' అని రాసుకొచ్చింది. ప్రస్తుతం ఈ ఫోటోలు వైరల్ గా మారాయి.

# బిగ్ బాస్ బ్యూటీకి ఇదైనా కలిసొస్తుందా?




టాలీవుడ్ లో ఎవరి జాతకం ఎప్పుడు ఎలా మారుతుందో చెప్పడం కష్టం. ఎంత శ్రమించినా... బండెలకొద్ది టాలెంట్ వున్నా ఇసుమంతైనా లక్కు ఫ్యాక్టర్ లేకపోతే ఇక్కడ రాణించడం లైమ్ లైట్ లో దూసుకుపోవడం కష్టం. చాలా మంది అలాంటి అవకాశం ఎప్పుడొస్తుందా? అని ఆశగా ఆ రోజు కోసం ఎదురు చూస్తుంటారు. వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ తమ టాలెంట్ ని చూపిస్తూ కలిసొచ్చే అదృష్టం కోసం వేచి చూస్తుంటారు. ఇండస్ట్రీలోకి ఎంతో మంది కోటి ఆశలతో ఎంట్రీ ఇస్తున్నా అందులో కొంత మందిని మాత్రమే అదృష్టం వరించి స్టార్ లు మారుస్తోంది. అలాంటి అవకాశం కోసమే ఎదురు చూస్తోంది బిగ్ బాస్ బ్యూటీ దివి వధ్యా. 'మహర్షి'లో చిన్న పాత్రతో వెండితెరపై తన అదృష్టాన్ని పరీక్షించుకోవడం మొదలు పెట్టిన దివి మా నీళ్ల టాంక్ ఏ1 ఎక్స్ ప్రెస్ వరంవర జిన్నా గాడ్ ఫాదర్ ఏటీఎమ్ వెబ్ సిరీస్ లలో నటించింది. ప్రధానంగా తన పాత్రని లిప్ లాక్ ల కోసమే తీసుకుంటున్నారా? అనేంతగా దివి పై పలు సిరీస్ సినిమాల్లో లిప్ లాక్ సీన్ లు తీస్తున్నారు. అవి వైరల్ అవుతున్నా కానీ దివికి అనుకున్న స్థాయిలో మాత్రం గుర్తింపు లభించడం లేదు. ప్రస్తుతం దివి నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'రుద్రంగి'. జగపతిబాబు మమతా మోహన్ దాస్ విమలా రామన్ ఆశీష్ గాంధీ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. అజయ్ సమ్రాట్ దర్శకుడిగా పరిచయం అవుతున్న ఈ మూవీని రసమయి ఫిలింస్ బ్యానర్ పై రసమయి బాలకిషన్ నిర్మిస్తున్నారు. ఈ మూవీ కోసం దివి పై 'జాజిమొగులాలి' అంటూ సాగే ప్రత్యేక గీతాన్ని చిత్రీకరించారు. ఈ పాటతో పాటు సినిమాపై దివి భారీ అంచనాలే పెట్టుకుంది. ప్రత్యేక గీతంగా ఈ పాటని భారీ సెట్ లో దివితో పాటు కొంత మంది డ్యాన్సర్స్ పై చిత్రీకరించారు. ఈ సినిమాకు ప్రధాన హైలైట్ గా ఈ పాట నిలుస్తుందని తెలుస్తోంది. దివి గ్లామర్ నఫేల్ రాజా సంగీతం అభినయ శ్రీనివాస్ సాహిత్యం ఈ పాటకు మరింత వన్నె తెచ్చాయి. బుల్లెట్టు బండెక్కి వచ్చేత్తపా.. బాహుబలిలోని 'మనోహరి' గీతాల ఫేమస్ సింగర్ మోహన భోగరాజు ఈ పాటని ఆలపించింది. రీసెంట్ గా ఈ ప్రత్యేక ఐటమ్ సాంగ్ కు సంబంధించిన లిరికల్ వీడియోని చిత్ర బృందం విడుదల చేసింది.

# మీమ్స్ వల్ల దర్శకుడిగా మారిన నటుడెవరో తెలుసా?



మీమ్స్ వీటి గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. మనం ఎలాంటి మూడ్లో ఉన్నా మన పెదవిపై చిరునవ్వును తెప్పిస్తాయి. అందులో ఉన్నది నిజం లేదా అబద్ధం ఏదైనా కావచ్చు కానీ అది మాత్రం మనల్ని నవిస్తుంది. మన మూడ్ స్వింగ్ను మార్చేస్తుంది. మరి అలాంటి మీమ్స్ ద్వారా పడే ప్రభావంతో ఓ సినిమాను తెరకెక్కించే దర్శకుడు ఉన్నారనేది మీకు తెలుసా? హా అవును మీరు చదువుతున్నది నిజమే. అది మరెవరో కాదు దర్శకుడు వెంకీ. అసలు వెంకీ.. జ్ఞాపకంతో హీరోగా పరిచయమయ్యారు. స్నేహగీతం ఇట్స్ మై లవ్ స్టోరీ చిత్రాలకు మాటల రచయితగా పనిచేశారు. ఆ తర్వాత 2018లో విడుదలైన తొలిప్రేమతో దర్శకుడిగా మారారు. మిస్టర్. మజ్ను రంగ్ దే లాంటి లవ్ స్టోరీలను చిత్రాలను తెరకెక్కించి రొమాంటిక్ దర్శకుడిగా పేరు తేచుకున్నారు. ప్రస్తుతం ఈయన తమిళ స్టార హీరో ధనుష్తో సార్ సినిమా చేస్తున్నారు. ఇటీవలే ఈ చిత్ర ట్రైలర్ కూడా విడుదలై బాగా ఆకట్టుకుంది. ఈ నేపథ్యంలో ఈ సినిమా ఎందుకు తాను తెరకెక్కిస్తున్నారనే విషయమై మాట్లాడారు వెంకీ. "నేను మీమ్స్ ఎక్కువగా ఫాలో అవుతా. నా రంగ్ దే విడుదలైన తర్వాత వచ్చిన ఓ మీమ్ నన్ను ఆలోచింపజేసింది. 'నారప్ప' చిత్రాన్ని ఒకవేళ నేను తీస్తే అది కూడా సెకండాఫ్ లండన్లో సాగుతుందనేదే ఆ మీమ్. ఇక చాలు. లవ్స్టోరీలు చేయకూడదు అని దాన్ని చూశాక ఫిక్స్ అయ్యా. కొవిడ్ సెకండ్ వేవ్లో సార్ కథ రాసి నాగవంశీకి వినిపించా. ఆ తర్వాత ధనుష్ను కలిశా. ఆయన నా స్టోరీ వింటే చాలు నటించేందుకు ఎస్ చెప్పినా నో చెప్పినా ఫర్వాలేదనుకున్నా. వినడం పూర్తయిన తర్వాత డేట్స్ ఎప్పుడు కావాలి అని ఆయన అడగడంతో సర్ప్రైజ్గా ఫీలయ్యా.


స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

PAY BACK TO SOCIETY SNEHA CLUB | SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob
Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com


Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989